REGD. NO. A 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 9-2-62

జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 34 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 6

సీటుకు ఐదుగురు అభ్యర్థులు

దేశంలోని 2855 స్థానాల్లో కాంగ్రెస్ 2836 సీట్లకు పోటీచేస్తున్నది. ఇందులో ఒరిస్సా 140, కేరళ 126, కాశ్మీర్ 75 స్థానాలు చేరలేదు.

ఇక ప్రజాసోషలిస్టుపార్టీ 1,070; జనసంఘం 1,065; స్వతంత్రపార్టీ 1,031; కమ్యూనిస్టులు 830; సోషలిస్టులు 597; రిపబ్లికనులు 282; హిందూమహాసభ 182; ద్రవిడమున్నేత్రకజగం 142; పెజెంట్సువర్కర్సుపార్టీ 79; అకాలీలు 46; ఫార్వర్డుబ్లాకు 40, స్వతంత్రులు, చిల్లరపార్టీలవారు 4,169– పోటీచేస్తున్నవారి సంఖ్య మొత్తం 12,625. అంటే ఒక్కొకసీటుకు సరాసరి నలుగురైదుగురు అభ్యర్థులయ్యారన్నమాట. 1957 లో 2906 స్థానాలకు 10,793 మంది పోటీచేసారు.

ఇప్పుడు దేశంలో పోటీలేకుండావచ్చిన 13 స్థానాలు కాంగ్రెసుకు దక్కినవి. ఇందులో అగ్రతాంబూలం ఆంధ్రది. ఆంధ్ర 6, మధ్యప్రదేశ్ 3, మైసూరు 2, రాజాస్థాన్ 1, పశ్చిమ బెంగాల్ 1 పోటీలేనిస్థానాలు. పోటీలసంఖ్యలో ఉత్తరప్రదేశ్ ముందు వస్తుంది. (430 స్థానాలకు 2,627 మంది అభ్యర్థులు)

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికే ఓటు చేయండి

కావలి నియోజకవర్గ ఓటర్లకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రత్యేక విజ్ఞప్తి

ఆంధ్రలో పర్యటన: ప్రజలపై నెహ్రూ మంత్రప్రభావం

ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ మంగుళూరునుండి కావలి పార్లమెంటు నియోజకవర్గ ఓటర్లకు ఈ క్రింది ప్రత్యేక సందేశము పంపారు:.

"నా స్నేహితుడు సహచరుడైన శ్రీ బి. గోపాలరెడ్డి కావలి పార్లమెంటు నియోజకవర్గములో పోటీచేయుచున్నారు. దురదృష్టవశాత్తు పూర్తివిశ్రాంతి తీసుకోవలసిందిగా వారు డాక్టర్లచే కోరబడినారు. అందువల్ల వారు తన నియోజకవర్గములో పర్యటించలేరు. వారు త్వరగా కోలుకోగలరని ఆశిస్తాను. ఏమైనా, ఎన్నికలలోగా వారు తన నియోజక వర్గములో పాల్గొనజాలక పోవచ్చు. ఓటర్లు శ్రీ గోపాలరెడ్డిగారికి ఓటుచేయగలరని, తద్వారా కాంగ్రెసు ఆశయ కార్యక్రమాలపట్ల తమకున్న అచంచల విశ్వాసాన్ని ప్రకటించగలరని ఆశిస్తాను. శ్రీ గోపాలరెడ్డికి నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను."

శ్రీ నెహ్రూ తన ఈ సందేశాన్ని అధికార ముద్రగల కాగితంమీద గాకుండ, మామూలు తెల్లకాగితంమీద వ్రాసికంపడం విశేషం. ఎన్నికల ప్రచారానికి అధికార యంత్రాంగాన్ని వుపయోగించరాదు అనే పద్ధతి యందువలనే గమనార్హం. రాజాజీపోలోటి స్వేచ్ఛ



పూర్తిగా ఈ వయోవృద్ధుడైన నాయకుడ్ని గూర్చి ఆలోచించరేమో!

ఆంధ్రలో ప్రధాని పర్యటన

భారతప్రధాని శ్రీ నెహ్రూ ఈనెల 3, 4 తేదులలో ఆంధ్రదేశంలో విశాఖపట్నం, విజయవాడ, కడప, వరంగల్లు, హైదరాబాద్ నగరాలలో పర్యటించి, దాదాపు ఏడెనిమిది లక్షలమందికి కాంగ్రెసుసందేశం వినిపించినారు. ప్రజలపై ప్రధాని నెహ్రూ మంత్రప్రభావం ఏమాత్రం తగ్గలేదనిపించింది. దేశాభివృద్ధికి ప్రతిబంధకాలు కల్పిస్తున్న ప్రతికక్షులను ప్రోత్సహించరాదని హెచ్చరిక చేస్తూ, నవభారత నిర్మాణానికి ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తున్న కాంగ్రెసుమహాసంస్థకే గెలిపించాలని ప్రధాని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

ప్రజాసంస్థ కాంగ్రెసు

ఇండియా చరిత్రలో కాంగ్రెసుసంస్థ స్థానాన్ని గురించి వివరిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ యిలా అన్నారు.

"భారత జాతీయకాంగ్రెసు దేశంలోని కోట్లాదిగోట్ల ప్రజలకు ప్రతినిధి. ఇది దేశ వ్యాప్తమైన మహాసంస్థ. ఇలాంటిసంస్థ లభించడం ఇండియా అదృష్టమనే చెప్పుకోవాలి. భారతజాతిని సమైక్యంగా నడిపించడంలో ఈసంస్థపాత్ర ఎంతైనా వున్నది. భారత జాతీయ కాంగ్రెసు 77 సంవత్సరాలక్రితం అవతరించింది. ఇది యొకరి సొంతదొడియాస్తిం కాదు. కాంగ్రెసుసంస్థ మీది, నాది, ఈ దేశంలో అందరిదీను. గాంధీజీ పెంచిపోషించినసంస్థ కాంగ్రెసు.

—కొరవ 6-వ పేజీలో

'కమ్యూనిస్టులు స్వతంత్రపార్టీని బలపరచరు'

భూపేష్‌గుప్త ప్రకటన: వ్యక్తిత్వమున్న ఏ కమ్యూనిస్టూ స్థానిక నాయకుల స్వార్థప్రేరిత లాలూచీవ్యవహారాలను సమర్థించలేరు

రాజ్యసభలో కమ్యూనిస్టుపక్ష నాయకుడు, కేంద్ర కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు అయిన శ్రీ భూపేష్‌గుప్త 4 తేది కోయంబత్తూరులో పత్రికా విలేఖరులతో యిలా అన్నారు–

"దేశంలో ఎక్కడకూడా మతసంబంధమైన పార్టీలతోగాని, స్వతంత్రపార్టీవంటి వాటితోగాని కమ్యూనిస్టుపార్టీకి ఎలాంటి పొత్తూలేదు. పైగా, ఎన్నికలలో మతసంబంధమైనపార్టీలు, స్వతంత్రపార్టీ నాయకులు పాలు లేకుండా చేయడమే మా కమ్యూనిస్టుపార్టీ ఆశయం"

స్వతంత్రపార్టీని అర్థ్యాటంతప్పు మరేమీ లేదనికూడా శ్రీ గుప్త చెప్పారు–

('హిందూ' ఫిబ్రవరి 6)

శ్రీ భూపేష్‌గుప్త 7 తేది హైదరాబాదులో పత్రికలవారితో మాట్లాడుతూ యిలా చెప్పినట్లు, 8 తేది 'ఆంధ్రప్రభ'వార్త.

"స్వతంత్రపార్టీని వచ్చే ఎన్నికలలో పూర్తిగా ఓడించవలసిన అవసరం ముఖ్య లక్ష్యమనికూడా ఆయనచెప్పారు. కమ్యూనిస్టులు ఎక్కడా స్వతంత్రపార్టీని బలపర్చరని, వచ్చే ఎన్నికలలో మతసంబంధంగల పార్టీల అభ్యర్థులనుకూడా తాము బలపర్చడంలేదని ఆయన స్పష్టంగా తెలియచేసారు"

స్వతంత్రపార్టీ విషయంలో ఆంధ్ర కమ్యూనిస్టు నాయకులుకూడా ఈవిధంగానే చెప్పారు. కాని కావలిపార్లమెంటు నియోజకవర్గంలోమాత్రం ఈ నాయకుల అభిప్రాయాలకు భిన్నంగా జరుగుతున్నది. ఈ లాలూచీ స్థానికనాయకులతో, లేక పైవారికి తెలిసి జరుగుతున్నదో మాకు తెలియదు. కాని బెజవాడరెడ్డి కంఠరయ్య కేవలం తన స్వార్థంతోనే, స్వతంత్రపార్టీతో ఒప్పందానికి దిగినాడని భావించవలసివస్తున్నది.

నెల్లూరుజిల్లాలో కమ్యూనిస్టుపార్టీ పరిస్థితి వర్గాలలో పడిపోయింది. ఆశయాలకు, సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చింది. తమకు బద్ధశత్రువులైనవారితోకూడా చేతులు కలుపుతున్నది. ఈపార్టీ ఒకనియోజకవర్గంలో అనుసరిస్తున్న

—కొరవ 11వ పేజీలో

ఫైన్ కాఫీ వర్క్సు వారి

శ్రేష్ఠమైన కాఫీపొడి – వక్క పొడి

కాఫీపొడి	ప్లాస్టిక్ డబ్బా ఎ. 400 గ్రాములు	రూ. 3–00
	200 ,,	1–50
	100 ,,	0–75
	50 ,,	0–38
వక్కపొడి	మేలురకము 150 గ్రాములు	రూ. 1–50
	75 ,,	0–75

ప్రశస్తమైన కల్తీలేని యీ పొడులను వాడండి.

Best Quality Coffee & Betal Nut Powders of Fine Coffee Works.

ఏజంట్లు కావలెను – వ్యాపారస్తులకు మంచి కమిషన్ ఇవ్వబడును.

ఫైన్ కాఫీవర్క్సు, ట్రంకురోడ్డు – నెల్లూరు

జమీన్‌రైతు

శ్రీ ప్లవ, మాఘ శుద్ధ పంచమి
9-2-1962 శుక్రవారం

కాంగ్రెసుకే మీ ఓటు

"కాంగ్రెస్ గత పదునాలుగేండ్లుగా దేశానికి అమోఘమైన సేవచేసింది. సుస్థిరమైన,పటిష్టమైన ప్రభుత్వాన్ని నెలకొల్పి, భారత ప్రజల మహత్తర పురోగతికి అవసరమగు సుదృఢ పునాదులను నిర్మించింది. ఈవిషయంలో మీరు నాతో ఏకీభవిస్తే కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటుచేయండి. లేకపోతేవద్దు."

ప్రధాని శ్రీ నెహ్రూ ఆంధ్రప్రజలకు చేసిన విజ్ఞప్తియిది. ఇది అహంకారపూరితమైనది కాదు; ఆత్మవిశ్వాసంతో కూడినది. యాభై ఏండ్ల కాంగ్రెస్ చరిత్ర శ్రీ నెహ్రూ జీవితం. స్వరాజ్యపోరాటంలో ముందునిలచిన నెహ్రూ స్వరాజ్య ఫలాన్ని ప్రజలకందజేయుటలో నేడూ సారధ్యం వహిస్తున్నారు. స్వాతంత్ర్యం రాకముందే రెండు దశాబ్దాలముందో, శ్రీ నెహ్రూ, భవిష్యత్ భారత స్వరూపాన్నిగూర్చి కలలుగన్నారు. తన వూహలను తోటి కాంగ్రెస్ వాదులకు వివరించారు. వారి సమ్మతి బడసారు. కాంగ్రెస్ చేత ఆమోదింపజేశారు. జాతీయ ప్రణాళికా సంఘాన్ని ఏర్పరచారు. స్వాతంత్ర్యానంతరం ప్రధానిగా ఆ కలలకు, వూహలకు, కాంగ్రెస్ తీర్మానాలకు క్రియారూపం యిచ్చుటకు పూనుకొన్నారు. ఆ మహా ప్రస్థానంలో పదకొండేళ్ళు గడిచాయి. సాఫల్యం పొందిన తన కలల పర్యవసానాలు నిన్నన్ని రూపాలను కనుపిస్తున్నవి. దేశం అభివృద్ధిచెందింది ప్రజల జీవన ప్రమాణం అభివృద్ధిచెందుతున్నది. కాని ఈ కృషి యింకా ఎంతోకాలం జరుగవలసివున్నది. తాను దేశాభివృద్ధికి సుస్థిర పునాదులు నిర్మించినవాడు కాబట్టి, తనసేవ, తన విధానాలు నచ్చితేనే ఓటుచేయుమని అడిగే ఆత్మవిశ్వాసం ప్రధాని శ్రీ నెహ్రూకు కలిగింది. భారత ప్రజలు కాంగ్రెస్ మినహా, మరేపార్టీని అభిమానించరనే పరిపూర్ణ విశ్వాసం వారి కుండడంగూడా దీనికి మరొక కారణం.

కాంగ్రెస్‌లో లోపాలు లేకపోలేదు. స్వలాభపరులైన కొందరు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అధికారాన్ని తమ స్వప్రయోజనాలకు వుపయోగపెట్టుకొంటున్నారు. అది శ్రీ నెహ్రూకైనం కాదనలేదు. అలాంటివారు యింకెంతోకాలం సంస్థలో నిలువలేని పరిస్థితులు కలుగుతున్నవి. అలాంటివారినుండి సంస్థను కాపాడి శుద్ధిచేసే కృషి ప్రారంభించవలసివున్నది. ప్రధాని కూడా ఆవిషయం స్పష్టంగా చెప్తున్నారు. ఎలుకలున్నవని ఇంటిని తగులబెట్టుకోము. నల్లులున్నవని మంచాన్ని విరగగొట్టుకోము. అట్లే సేవాత్యాగాలతో, ఎందరో దేశభక్తుల ఆత్మార్పణలతో పునీతమై, పూజ్యబాపూజీ; శ్రీ నెహ్రూవంటి మహనీయుల అపూర్వ నాయకత్వంగలిగి, స్వాతంత్ర్యపతాకాన్నిపంచే మిన్నుముట్టిన దీక్షాకంకణంతో దేశాభివృద్ధి ప్రణాళికా మహాయజ్ఞం నిర్వహిస్తున్న కాంగ్రెస్ సంస్థను, ఏవో కొన్నిలోపాలు, ఎవరో కొందరు స్వార్థపరులున్నంతమాత్రాన నిరాదరించడం, చేయూత నివ్వకపోవడమూ అవుతుంది. అందువల్ల రాజకీయస్వార్థపరుల మాటలువిని పొరపాటు చేయవద్దని; దేశస్వాతంత్ర్యాని

శ్రీ చెంచురామానాయుడుపట్ల బీదప్రజల ఆదరాభిమానాలు

కందుకూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చెంచురామానాయుడు గారు విజయదుందుభులు మోగిస్తున్నారు. శ్రీ నాయుడుగారి తరఫున కందుకూరు నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో కాంగ్రెసు ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నది. ఇక్కడ కాంగ్రెసు ప్రచారానికి ఇతర నియోజకవర్గాలలోని ప్రచారానికి ప్రధానమైన వ్యత్యాసం కనుపిస్తున్నది. 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బయలుదేరి ప్రతి గ్రామాన్ని సందర్శించి కాంగ్రెసు సందేశాన్ని వినిపించకజేయటమే కాదు యింటింటికివెళ్లి ఓటర్లను కలుసుకొంటున్నారు. కాంగ్రెసు ప్రచారకులందు, కందుకూరు నియోజకవర్గంలో నూతనోత్సాహాన్ని కలిగిస్తున్నది.

శ్రీ చెంచురామానాయుడుగారు స్వయంగా హరిజనవాడలు, వడ్డెరకేరీలు వంటి పాటకజన కేంద్రాలను సందర్శించి, కాంగ్రెసు సందేశాన్ని వాడవాడలకు గొంపోతున్నారు. నియోజకవర్గంలో మొత్తం హరిజనవారి పాటకజనాందరు శ్రీ చెంచురామానాయుడుగారికే ఓటిస్తారు.

శ్రీ చెంచురామానాయుడుగారు శ్రీ లోకయ్యనాయుడు సహితంగా కాంగ్రెసు అభ్యర్థి [illegible] జనవరి 28 తేదినుండి యీనెల 3 తేదివరకు కందుకూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఆనందపురంలో శ్రీ కలకటేని వెంకయ్యగారి అధ్యక్షతన గ్రామస్థులందరు శ్రీ నాయుడు గారికి స్వాగతమిచ్చి, తమ పూర్తి సహకారాన్ని ప్రస్తుమని వాగ్దానము చేశారు. కంచార్తివారి పాలెం,చుట్టుగుంట గ్రామాల ప్రజలు నాయుడుగారిని ఏకోన్ముఖంగా బలపరుస్తున్నారు. అమ్మపాలెం(?) శ్రీ [illegible] మినహా గ్రామస్థులందరూ నాయుడు గారికే తమ సహకారాన్ని వాగ్దానంచేశారు. కొండపాడు, పాలూరు, గోపాలపురం గ్రామస్థులందరు శ్రీ చెంచురామానాయుడు గారికే ఏకోన్ముఖంగా బలపరుస్తున్నారు. బద్దిపూడి, కొత్తపేట గ్రామాలను శ్రీ నాయుడు, శ్రీ ఏ. వి. సుబ్బారెడ్డి గారలిరువురు కలసి సందర్శించారు. వేలాది ప్రజలు హాజరై, నాయుడుగారికి తమ సంపూర్ణ సహకారాన్ని వాగ్దానంచేశారు.



మేదరం గ్రామంలోకూడ మున్సిఫ్ మిరియం ఓటర్లు శ్రీ నాయుడు గారికే బలపరుస్తున్నారు. కలమూరు గ్రామం మొత్తం నాయుడు గారి పక్షమైంది. ఇక్కడ మాజీ అధ్యక్షుడు శ్రీ మండాది కొండపనాయుడు స్వతంత్రపక్షం బలపరుస్తానని వాగ్దానం చేసినా కాని తిరిగి ఆయన శ్రీ చెంచురామానాయుడుగారి సెంటుకిరిగి ఉత్సాహంగా ప్రచారం సల్పడంతో దివివారి ఆశలు నిరాశలైనవి. ఈ గ్రామంలోని 2400 మంది ఓటర్లలో పదియారువందల, అటి ఆంధ్రుల అంతరాలాలని శ్రీ నాయుడు గారికే బలపరచుటకు తీర్మానించుకున్నారు. దీనికి సమీపగ్రామాలైన మునాసిపాలెం, కంటపాలెం, కొత్తపాటివారిపాలెం, పెంకనపాలెం, రామనాధపురం, చిత్రకవివారిపాలెం గ్రామస్థులందరూ నాయుడు గారినే ఏకోన్ముఖంగా బలపరుస్తున్నారు. మహాదేవపురం గ్రామస్థులందరూ నాయుడు గారినే బలపరచుటకు తీర్మానించుకున్నారు. ఎర్రగొండపాడు గ్రామస్థులు మొదట స్వతంత్రపార్టీని బలపరచుటకు తీర్మానించుకొనివుండిరి కాని ఆ గ్రామంలో మధ్యలో ఒక విప్లవం ఉత్పన్నమై, శ్రీ నాయుడుగారిని వారి గ్రామంలోనికి పోయి సభ జరిపించి, మొత్తంగ్రామం పూర్తి సహకారాన్ని వాగ్దానంచేశారు. వెంకటాద్రిపాలెంలో ఒక్క యిల్లు మినహా మొత్తం గ్రామం శ్రీ నాయుడు గారిని బలపరచుటకు తీర్మానించుకున్నారు. చినకపని, పెదకపని, మాలపగుంట, ఆ పరిసర గ్రామాల వారందరూ శ్రీ నాయుడు గారికే తమ పూర్తి మద్దతును వాగ్దానంచేశారు.

పాటకజనం శ్రీ చెంచురామానాయుడు గారిపట్ల చూపుతున్న ఆదరాభిమానాలు అపూర్వం గాంచుచున్నవి. ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టులబలం చాలతక్కువ. పున్నారెడ్డిలోగూడ చీలికలేర్పడినవి. అందులో ఒక బలీయమైనవర్గం- మాజీ కమ్యూనిస్టుప్రముఖులు శ్రీ ఎర్రారెడ్డి, శ్రీ నరసింహారావు ప్రభృతులు శ్రీ నాయుడు గారి విజయానికై ప్రశంసనీయమైన కృషిచేస్తున్నారు. వీరు చుండి మొదలైన గ్రామాలలో కాంగ్రెసుకు సాన్నిహిత్యాన్ని కలిగించారు.

ఇక ప్రతిపక్షస్థితి దీనమైపోయింది. ఓటర్ల వద్దకువెళ్లి కాళ్లవేళ్ల పడుతున్నా ఓటర్లు కాంగ్రెసుకే బలపర్చుటకు కృతనిశ్చయులు గానుండుట యిప్పటికే తమ పరాజయం నిర్ణయం అని స్పష్టంగా అర్థంచేసుకొని చూస్తున్నారు. దివివారికి కట్టుకొమ్మలైన ఆనందపురం, ఎర్రగొండపాడు, ఆరూరు, మహాదేవపురం, బద్దిపూడి, గోగులపాడు, చుండిగ్రామాలు కాంగ్రెసు వశమైనవి.

దివివారి స్వగ్రామమైన ఒకటివారిపాలెంలోకూడ సగంఓట్లు శ్రీ చెంచురామా నాయుడు గారు ఆశిస్తున్నారు. కందుకూరు టౌన్‌లోకూడ శ్రీ నాయుడు గారికి పెద్ద ఓట్లు మెజారిటీ వచ్చేట్టున్నది.

పొన్నలూరు ఫిర్కాలో నాయుడు గారికి 2 వేల ఓట్లు మెజారిటీ రాగలదని ఆశిస్తున్నారు. పొన్నలూరు పోలింగ్ కేంద్రంలోని 2500 ఓట్లలో దివివారికి నూటికి 10 వంతులు ఓట్లువస్తే బహుఎక్కువ అని అంటున్నారు.

అన్ని నియోజకవర్గాలవలెనే ఈ నియోజకవర్గంలోకూడా కావనపథక స్వతంత్ర పార్టీకి తోసేయాలనకూడా, పార్టీ మొంటుకు కాంగ్రెస్ అధ్యక్షు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారికేర్పే సూచనలు స్పష్టంగా కనుపిస్తున్నవి.


కందుకూరు నియోజకవర్గంలో 40 వేల ఓట్లు పోలు కాగలవని ఆశిస్తున్నారు. 40 వేల పోలైతే 7 వేల మెజారిటీ, 35 వేల పోలైతే 5 వేల మెజారిటీతో శ్రీ చెంచు రామానాయుడు తప్పక విజయం పొందగలరని తటస్థవర్తులు భావిస్తున్నారు.

కందుకూరు నియోజకవర్గంలో శ్రీ చెంచు రామానాయుడు గారి విజయం నిస్సందేహము, తథ్యమని పునరుద్ఘాటన చేయనవసరంలేదు.

—ఒక విలేఖరి.

కాంగ్రెస్‌మీదవిశ్వాసముంచినట్లే, దేశంకోసం వారికిగూడా కాంగ్రెస్‌ను నమ్మకలిగిందని మనవిచేస్తున్నారు.

ఆంధ్రలో ముఖ్యంగా కాంగ్రెసు వ్యతిరేకపక్షాలు రెండున్నవి. అందులో ఒకటి కమ్యూనిస్టుపార్టీ. దీని దేశద్రోహ వైఖరి, చైనాకు అనుకూల విధానాలు ప్రజలకు తెలియనివికావు. కమ్యూనిస్టుపార్టీకి ఓటివ్వడం దేశాన్ని అమ్ముకోవడమని, కడసారి ఓటు చేయవద్దని ప్రజలు గమనించవలెను. రెండవది స్వతంత్రపార్టీ: దీని అధ్యక్షుని పాలనలో ప్రజలకు శ్రేయం లేదు. దేశాభివృద్ధికి వేయబడిన పునాదులు పెకలించివేయబడుతాయి. జీవితావసర వస్తువు ప్రతి ఒక్కదానికి విదేశాలపై ఆధారపడవలసిన పరిస్థితి కలుగుతుంది. ప్రజలు తమకు ఏది హితవో ఒకటికి రెండుసార్లు ఆలోచించి ఓటు చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాము.



కాడెద్దులకే మనముద్ర

(దుత్తలూరు రైతుబృందము)

కాడెద్దులకే- మనముద్ర !
కాంగ్రెసుపార్టీ- మనపార్టీ !!
ఘల్లనిమెడలో- మువ్వలుమ్రోయగ,
కాళ్లగిట్టలు- టకటకలాడగ,
ధీరత్వంతో- శూరత్వంతో,
తీవిగముందుకు నడుస్తూఉండే-
వీరులైన మనఎద్దులజూడగ....అ....
స్వతంత్రగుండెలు- అవిసిపోయినవి !
కమ్యూనిస్టులు- కండ్లేమూసిరి !!
సోషలిస్టులకు- కోపవచ్చెను,
జనసంఘానికి- జ్వరముపట్టినది,
రిపబ్లికనుల- రాకలెపోయె,
చిల్లరవాళ్లూ- చివికిపోయిరి....ఈ....॥కా॥
ఏమిమహాత్మ్యం ! ఎంతరాజసం !
చల్లనిరాజ్యం ! మనరాజ్యం!
కాడెద్దులదే- మనరాజ్యం !
కాడెద్దులకే- మనముద్ర !
కాంగ్రెసుపార్టీ- మనపార్టీ !!

గోపాలరెడ్డి ఈనాటికీ నాకు అభిమానపాత్రుడు

వారిని వ్యతిరేకించడం తనకు బాధగా వున్నదని శ్రీ రాజాజీ

—(o)—

రామచంద్రారెడ్డినిగూర్చి చెప్పుటకు ఏముంది?

[మా ఎలక్షన్ పరిశీలకుడు]



4 తేదీ సాయంకాలం కావలిలో జరిగిన బహిరంగసభలో శ్రీ రాజాజీ ఇలా అన్నారు.

"శ్రీ గోపాలరెడ్డిని వ్యతిరేకించుటకు నేను చింతిస్తున్నాను. 24 ఏండ్లక్రితం యువకుడైన శ్రీ గోపాలరెడ్డిని నేను మంత్రినిజేసాను. గోపాలరెడ్డి నాకు ఆనాడెంత అభిమానపాత్రుడో, ఈనాడూ అంతే. ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించవలసిరావడం నాకు బాధగావున్నది. గోపాలరెడ్డిని నేను వ్యతిరేకించుటకు కారణం కాంగ్రెస్ టిక్కెట్టు — పైనున్నవాళ్లందరితో వారు భాగస్వాములు కావడమే."

రాజాజీవచ్చింది స్వతంత్రపార్టీ అభ్యర్థియైన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిని బలపరచుటకు. కాని శ్రీ రామచంద్రారెడ్డిని గూర్చిగాని, స్వతంత్రపార్టీని గూర్చిగాని రాజాజీ ఒక్కమాటకూడా చెప్పలేదు. చెప్పకూడదని వారి వుద్దేశ్యంగా వుండదు. కాని చెప్పుటకు ఏమీ లేకపోవడమే అందుకు కారణం.

శ్రీ రామచంద్రారెడ్డినిగూర్చి రాజాజీ చెప్పాలంటే, తాము స్వాతంత్ర్యపోరాటంలో వున్నప్పుడు శ్రీ రామచంద్రారెడ్డి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు విశ్వాసపాత్రుడుగా వుండినాడని; తామంతా జైళ్లకెళ్లినప్పుడు శ్రీ రామచంద్రారెడ్డి బ్రిటిష్‌వారిక్రింద పదవులు వహిస్తుండినాడని; తాము జమీందారీల రద్దును తలపెడితే శ్రీ రామచంద్రారెడ్డి జమీందార్ల పక్షం వహించి దానిని ప్రతిఘటించాడని; తాము రైతుసంక్షేమచట్టాలు తెస్తే శ్రీ రామచంద్రారెడ్డి వాటన్నిటిని వ్యతిరేకించాడని; 1937 లో తామంతా రాష్ట్రాలలో పోరాటంలో ఎన్నికలలో పాల్గొంటే, శ్రీ రామచంద్రారెడ్డి జస్టిస్‌పార్టీవాడుగా స్వరాజ్యాన్ని వద్దనేవారితో కలిసి కాంగ్రెస్ ప్రత్యర్థి అయినాడని; అప్పటినుండికూడా తాము కాంగ్రెస్‌లోవుంటే శ్రీ రామచంద్రారెడ్డిమాత్రం కొంతకాలం జనసంఘంలో, కొంతకాలం స్వయంస్థాపిత స్వతంత్రుల సంఘంలో వుండినాడని; శ్రీ రామచంద్రారెడ్డి రాజకీయ చరిత్ర అంతా స్వరాజ్యానికి వ్యతిరేకంగా, దేశహిత విఘాతంగా, ప్రజా విరుద్ధంగా వుంటున్నదని శ్రీ రాజాజీ చెప్పాలి. పాపం! ఇప్పుడు తనపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ రామచంద్రారెడ్డినిగూర్చి యింతకంటె ఎట్లా చెప్పగలరు? అందువల్లనే వారినిగూర్చి నోరు మెదపలేకపోయారు.

ఇక శ్రీ గోపాలరెడ్డిగారినిగూర్చి వారు చెప్పిన కారణం మిక్కిలి గమనార్హం. గోపాలరెడ్డి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించుటకు, ఒక్క రాజాజీయే గాదు, ఏ దేశభక్తుడైనా, నిష్పక్షపాతుడైనా, ఏ నిజాయితీపరుడైనా, ఏ నిరాడంబరుడైనా, ఏ ప్రజాసేవకుడైనా బాధపడక తప్పదు.

శ్రీ గోపాలరెడ్డి ఆంధ్రదేశంలోవున్న రాజకీయ వాదులలో, కాంగ్రెస్ నాయకులలో ఆదర్శప్రాయుడైన వ్యక్తి. స్వచ్ఛ-

—కొరవ 12వ పేజీలో

రాజాజీవిఅమృతవాక్కులుకావు, విషపుజల్లులు!

కాంగ్రెస్ దూషణ దండకంతప్ప పార్టీ ఆశయాల ప్రసక్తి లేదు

స్వతంత్రపార్టీ సంస్థాపకుడు శ్రీ రాజగోపాలాచారి ఆంధ్రదేశంలో మూడు ఎన్నికల సభలలో మాట్లాడితే, అందులో రెండు నెల్లూరుజిల్లాలో. ఆ రెంటిలో ఒకటి రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి నియోజకవర్గమైన కావలిలో జరిగింది.

ఎన్నికలు సమీపించేకొలది, గీతబోధించే మహానాయకుడు రాజాజీ మతి పూర్తిగా కోల్పోతున్నారా అనిపిస్తున్నది. తర్కశైల్యం, అనుభవం, ఆగ్రహం లేనివారు న్యాయమైన విమర్శకుగాని, ఆలోచనకుగాని అవకాశం వుండదంటారు. మహామేధావిగా పేరుపొందిన శ్రీ రాజాజీ తన మాటలలో పత్యక్షనుభవం పాటించడం లేదు. ప్రధాని శ్రీ నెహ్రూ స్వతంత్రపార్టీని విమర్శిస్తే దాని అభివృద్ధినిరోధకత్వాన్ని బట్టబయలు చేస్తున్నారేగాని, దూషణలకు దిగడంలేదు. శ్రీ నెహ్రూ కాంగ్రెసు చేసిన సేవను, అదిలక్ష్యించినదానిని ప్రజలముందు వుంచుతున్నారు. ఇతరపార్టీల వైఖరులను, విధానాలను విమర్శిస్తున్నారు. వాటిననుసరిస్తే కలిగే నష్టాలను గూర్చి హెచ్చరిస్తున్నారు. కాంగ్రెసు విధానాలు వచ్చినేటి దానికి ఓటివ్వమని అడుగుతున్నారు. కాంగ్రెసు ప్రచారంగాని, శ్రీ నెహ్రూ వుపన్యాసాలుగాని ఈ విధముగా నిర్మాణాత్మకమైన మార్గంలో నడుస్తున్నవి. కాంగ్రెసు చెప్పేమాటకు చేసినసేవ, అభివృద్ధికృషి, ఎంతైనా వున్నది. కాబట్టి, అది నిర్మాణాత్మక మార్గాన్ని విడవలసిన అవసరము లేదు.

కాని స్వతంత్రపార్టీవారికి అందులో శ్రీ నెహ్రూ చెప్పినట్లు పుట్టు వృద్ధాప్యంలో




కాంగ్రెస్ చేతిలోవున్న అధికారమనే మత్తుపదార్థపు సీసాను లాగివేయాలని కావలిసభలో రాజాజీ అన్నారు పాపం! ఆ పదార్థాన్ని తాము సేవించాలని రాజాజీ ఉబలాటం!

ప్రారంభమైన, స్వతంత్ర పార్టీవారికి, చెప్పకోడానికి ఏముంది? ఏమీలేదు కనుక, రాజగోపాలాచారిగారి వున్మత్త ప్రసంగాలే చెప్తున్నారు. శ్రీ రాజాజీ కావలిసభలో కాంగ్రెస్‌వారిపై కురిపించిన తిట్లవర్షంచూస్తే, వారిఆలోచనలు, మాటలు ఎంత అపథ్యంగా వున్నవో, అనాగరికంగా తయారవుతున్నవో; ఒకనాడు మేధావిగా పేరుపొందిన నాయకుడు యీనాడు తమపిచ్చి ప్రసంగాలవల్ల యెంత హాస్యనట పాత్రుడవుతున్నాడో, యెంతగా గౌరవాన్ని కోల్పోతున్నాడో బోధపడుతుంది. రాజాజీ ఆక్రోశంచూస్తే నిజంగా ఎవరికైనా జాలికలుగుతుంది. రాజాజీ కాంగ్రెసువారిని బకాసురులన్నారు; మిడతలదండులని వర్ణించారు; గాడిదలని తిట్టారు......యింకెంత దుర్భాషలకైనా వెనుకాడరు!

కావలి, నెల్లూరులలో వారి వుపన్యాసాలు వింటే, స్వతంత్రపార్టీ కార్యక్రమాన్ని గూర్చి ఒక్కమాట చెప్పలేదు; కమ్యూనిస్టుల గురించి నామమాత్రమైనా ఒక్క విమర్శ చేయలేదు; కంటకప్రాయంగా సాగిన వారివుపన్యాసం, కేవలం కాంగ్రెస్ దూషణదండకంగా వుండినది. అందువల్లనే విద్యావంతులను, ఆలోచనాపరులను ఆశ్చర్యపరచిన రాజాజీ వుపన్యాసం, ముప్పుతెచ్చింది. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అడిగినట్లు రాజాజీమాటలు "అమృతవాక్కు"లుగా లేవు. అవి విషపుజల్లులు.

శ్రీ రాజాజీ వుపన్యాసంలో గొంతు కలిపి గుంపులు పాడినట్లు ... కాంగ్రెస్‌కు ఓటు చేయవద్దని చెప్పారు.

—కొరవ 12వ పేజీలో



శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారికిమించిన జాతీయవాది లేడంటుంది వారి ప్రచార పత్రిక. ఇదేకాబోలు వారి జాతీయత!

స్వతంత్రపార్టీకి చెందినవ్యక్తి స్వంతమాటలలో

శ్రీ రామచంద్రారెడ్డి స్వార్థపూరితరాజకీయాలు

కాంగ్రెస్ వాదులు తెగపుతూ ... కున్నారని, సంగ్రామం వివాదకరులు కున్నారని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి రాజాజీ సమక్షంలో నెల్లూరు సభలో చిన్నగొంతుతో చల్లగా శలవిచ్చారు. కాంగ్రెస్ వంటి సువిశాలమైన సంస్థలో, అధికారాన్ని నిర్వహిస్తున్న సంస్థలో అభిప్రాయ భేదాలుండడం, వివాదకరడం అస్వాభావికమేమీ కాదు; అది సహజం. కాని మూడేళ్ళ వయస్సుగూడా లేకుండ, మొట్టమొదటి ఎన్నికలో పాల్గొంటూ, ఆ ఎన్నికలలోగూడా అన్నిస్థానాలకు అభ్యర్థులు దొరకని స్వతంత్ర పార్టీలో రొంపికర్లున్నాలో, రొంపి స్వార్థపూర్ణలో, రొంపి అధికారవాదమున్నదో నాపవవర్త నెల్లూరుస్థానానికి స్వతంత్రపార్టీ అభ్యర్థిగా నిర్ణయింపబడి, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగారల సంతకాలతో అధికారయుతంగా పత్రంగూడా యిష్యబడి, నామినేషన్‌గూడా దాఖలుచేసిన తర్వాత, పార్టీ అభ్యర్థిగా ప్రకటింపబడిన శ్రీ ఇప్పా రామయ్యనాయుడు గారి ఉపసంహరణ పత్రంలో తెలుస్తుంది.

శ్రీ రామయ్యనాయుడు గారి ఉపసంహరణపత్రం నుండి యథార్థంగా—

"22[?]తేది బ్రూక్ టిన్ జరిగింది. ... గా ... కట్టడములోని 16 వార్డులలో ... గా విజ్ఞప్తి, నత్వరణగుర్తును ప్రారంభించుకున్నారు. ఆ దినమే శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి, శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి తదితరులు నన్ను వంతపేటలోని కొర్లవారిబంగళాకు పిలిపించి 'కమ్యూనిస్టులకు-మాకు కావలిపార్లమెంటు నియోజకవర్గములో ఒప్పందము జరిగినది. అందుచేత నెల్లూరు నియోజకవర్గములో కమ్యూనిస్టుపార్టీని బహిరంగముగా బలపరచ వలసివచ్చింది. కావున, మీరు పోటీనుండి విరమించుకోండి' అని ఒత్తిడిచేసినారు. అట్లు విరమించుకొననిఎడల పార్టీనుండి తీసివేస్తా మనిగూడా బెదరించినారు.

"నేను పార్టీపాలసీ వ్యతిరేకముగా వ్యవహరించుటకు అంగీకరించలేదు. పార్టీస్థాపకులైన శ్రీ రాజగోపాలాచారిగారు, శ్రీ ఆచార్య రంగాగారు కమ్యూనిస్టులతో మనపార్టీవారు ఎన్నికలపొత్తు గాని, సర్దుబాటు గాని పెట్టుకోకూడదని ప్రతిరోజూ ఘోషించుచున్నారు.

"ఏడుగురు ఎం. ఎల్. ఏ. నియోజకవర్గములుగల కావలి పార్లమెంటుకు ఇద్దరు ఎం. ఎల్. ఏ. అభ్యర్థులను నిలిపి, తనకు సెంట్రలునుండి వచ్చిన ధనసహాయమును ఆ తక్కిన 5 మంది కమ్యూనిస్టు అభ్యర్థులకు పంచిపెట్టి వారి సహాయముతో తాను పార్లమెంటుమెంబరు కావాలని ఒక్క రాష్ట్ర పార్టీకే అధ్యక్షులైన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు తలంచడము విచారకరమే కాదు, పార్టీనే గాయపరచినట్లయినది.

"శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు ఎన్నికలమిషతో శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారిని ఓడించి బుచ్చిరెడ్డిపాలెములో దొడ్లవారికిని, మేనకూరువారికిని పూర్వమునుండి వుంటూవున్న తగాదాల కక్షతీర్చుకొనుటకై యీ పన్నాగము పన్నారని, అందుచేతనే నెల్లూరుజిల్లాలో పార్టీని యేమాత్రము అభివృద్ధికరచకుండా ఒక్క బెజవాడ గోపాలరెడ్డి గారిమీదనే కక్షతీర్చుకొనుటకు పూనుకున్నారని ఓటరులందరికి బాగ అర్థమయినది.

ఇక శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డిగారు ఆసం కుటుంబంమీద వున్న ద్వేషముచేత

—కొరవ 12-వ పేజీలో.



ఎలక్షన్ వార్తలు

కాంగ్రెస్‌కు ద్రోహంజేస్తున్న పి. పి. సి. సభ్యుడు

కావలి తాలూకాలో ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులైన శ్రీ పుట్టంరెడ్డి రామరెడ్డి ఒక్కడే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చేస్తున్నాడు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చేయవలసినవారే కాంగ్రెసుకు హృదయపూర్వకంగా చేస్తుండగా; కాంగ్రెసులో బాధ్యతగలవ్యక్తియైన ఈ రామరెడ్డి సంస్థకు ద్రోహంచేయడం క్షమార్హంగాదు. ఇతనిని వెంటనే కాంగ్రెస్ నుండి తొలగించడం అవసరం.

ఈ పుట్టంరెడ్డి రామరెడ్డి అల్లిమడుగు కాలనీవారులైన నిరుపేదల నోరుగొట్టి, వారికి వుద్దేశింపబడిన ధనం వేల రూపాయలు దిగమ్రింగాడని, సమగ్ర విచారణజరిపి, తగినచర్య తీసుకోవాలని, గిరిజనుల పరిస్థితుల విచారణ సంఘాధ్యక్షులు శ్రీ బెజ్జంకి రాఘవయ్య ప్రభుత్వానికి రిపోర్టుచేసినట్లు తెలుస్తున్నది.

పేదవారికి సహాయం చేయకపోగా, పేదవారికి వుద్దేశింపబడిన ద్రవ్యాన్ని ఈవిధంగా వినియోగించిన పెద్దమనిషికోటకు కావలి ఓటర్లు ఎంతవరకు విలువివ్వదగివుంటుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాము.

—ఒక కావలి ఓటరు.

కావలి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వెలంపల్లి పెంచలయ్య

కావలి శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వెలంపల్లి పెంచలయ్య; చేస్తున్న ఉద్యోగాన్ని వదలుకొని 1930లోనే కాంగ్రెస్‌లో చేరి, దేశమునకు, ముఖ్యంగా యానాది ఎరుకల వగైరా గిరిజనులఅభ్యున్నతికి నిరంతరం సేవచేస్తున్న నిరాడంబరజీవి.

ఆ 1930 లోనే శ్రీ పెంచలయ్య నెల్లూరులో యానాది బాలబాలికలకొరకు రాత్రి పాఠశాలనడిపారు. యానాది ఎరుకల వగైరా పేదలకొరకు ఎన్నో హాస్టళ్లను నిర్వహించారు. వారి అభ్యున్నతికి ఎన్నో కాలనీలను నెలకొల్పారు. 1938 లో సి. టి. ఆక్టు రద్దుకు శ్రీ పెంచలయ్య శ్రీ బెజ్జంకి రాఘవయ్య నాయకత్వాన ఒక్క నెల్లూరుజిల్లాలోనే గాక కృష్ణ గుంటూరు జిల్లాలలోకూడా సంచరించి, సభలుజరిపి, యానాది వగైరాలకు పీడగా వుండిన ఆ చట్టం రద్దుకు ఎంతో కృషిచేసారు. 1946 లో కందుకూరు తాలూకాలో కొంతమంది యానాదులమీద గ్యాంగుకేసు పెట్టగా, దానినుంచి తప్పించుటకు శ్రీ పెంచలయ్య అమోఘమైన సేవచేశారు. ఈవిధంగా శ్రీ పెంచలయ్య 1928 లో మ్యాట్రిక్ ఫైనల్ తరగతిలో వుత్తీర్ణుడై, ఉద్యోగాన్నిపొంది, పేదవారైనాకూడా మహాత్ముని పిలుపుతో ఆ వుద్యోగానికి స్వస్తిచెప్పి, స్వాతంత్ర్యసమర రంగంలో దూకిన త్యాగి. అమాయకులు, సంఘంలో అట్టడుగునవున్న గిరిజనుల సేవకు జీవితాన్ని వినియోగిస్తున్న వ్యక్తి.

కావున రాజకీయ జీవితంగాని, సంఘసేవా చరిత్రగాని లేని ప్రత్యర్థులకు గాకుండా; కాంగ్రెస్ అభ్యర్థియైన శ్రీ వెలంపల్లి పెంచలయ్యకు కావలి నియోజకవర్గంవారు ఓటు చేసి; సేవకు త్యాగానికి విలువివ్వగలరని ఆశిస్తాను.

—ఒక గిరిజనుడు.

మోచర్ల హనుమంతరావు ప్రకటన

సూళ్లూరుపేట తాలూకా కాంగ్రెస్ వాది శ్రీ మోచర్ల హనుమంతరావు ఈ క్రింది ప్రకటన గావిస్తున్నారు—

"సూళ్లూరుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తుచేయ సంకల్పించినవారిలో నేనొక్కడ్ని. కాని 1920 నుండి కాంగ్రెస్ వాదిగావుంటున్న శ్రీ తమ్మపురెడ్డి సిద్ధయ్యనాయుడుగారి అభ్యర్థిత్వం మా తాలూకాకు శ్రేయస్కరమనే వుద్దేశ్యంతో, వారికి అవకాశమిచ్చుటకు, నేను విరమించుకున్నాను.

"కాని కాంగ్రెస్‌లో మాతోపాటు సేవచేసిన శ్రీ బర్రెల్లపాటి పేరారెడ్డి యిప్పుడు కాంగ్రెస్‌కు ద్రోహం తలపెట్టడం, కాంగ్రెస్ వాదులమైన మాకు విచారం కలిగిస్తున్నది. ఇదేగాక, శ్రీ పేరారెడ్డి తన ఎన్నికల ప్రచారంలో నాపేరును వుపయోగించుకోవడం ఆశ్చర్యకరం. నన్ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయిస్తే, తాను వదలుకుంటానని వారి ప్రచారం. కాని నేను కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తుచేసినప్పుడు నాకు వ్యతిరేకంగా శ్రీ శ్రీనివాసులురెడ్డి గారికి సాక్ష్యం యిప్పించినప్పుడు వీరి స్థానికాభిమానం, నాకట్లవున్న వీరి అభిమానం ఏమైందని అని నా ప్రశ్న. 1952 లో కూడా నాకు వ్యతిరేకంగా, శ్రీ పేరారెడ్డి ప్రత్యర్థులు, వెంకటగిరి తాలూకాకు చెందిన వ్యక్తిని బలపరచిన విషయంకూడా సూళ్లూరుపేట తాలూకావాసులు మరచిపోరనుకుంటాను. కావున పేరారెడ్డిగారి స్థానికాభిమానపు దుష్ప్రచారానికి ఓటర్లు తలయొగ్గరాదని మనవిచేస్తున్నాను.

"గతంలో సూళ్లూరుపేట తాలూకా ప్రజల అండన నిలచింది కాంగ్రెస్. నేడు మన తాలూకా అభివృద్ధికి పూనికవహించి కృషిచేస్తున్నది కాంగ్రెస్. అందువల్ల కాంగ్రెస్ అండన నిలబడడం నేడు కూడా మన తాలూకా ప్రజల ధర్మం."

వెలిగండ్లఫిర్కాలో ఏ. సి.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గతవారంలో ఉదయగిరి నియోజకవర్గంలో పర్యటించి, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పులి వెంకటరెడ్డిగారికి అఖండవిజయం చేకూర్చవలసిందిగా, అనేక సభలలో ప్రబోధించారు.


30 తేది వంగపాడుకు విచ్చేసిన శ్రీ ఏ. సి. కి శ్రీ కుంకరి మాలకొండయ్య, శ్రీ కార్ల మాలకొండయ్యగారలు స్వాగతమిచ్చి మాలాలంకృతులను చేసారు. శ్రీ గోపాలరెడ్డి ఆంధ్రనాయకమణియని, అప్రస్తుతంగావున్న శ్రీ గోపాలరెడ్డిగారిని అద్వితీయమైన మెజారిటీతో ఎన్నుకోవడం అవసరమని విజ్ఞప్తిచేశారు. పులి వెంకటరెడ్డిగారుకూడా గోపాలరెడ్డిగారి అభ్యర్థిత్వ విశిష్టతను వివరించారు. "కాంగ్రెస్సుకై" "గోపాలరెడ్డి; పులి వెంకటరెడ్డిగార్లకే మీఓటు" అనే నినాదాలతో సభ మారుమ్రోగింది.

తర్వాత ఏ. సి. గురువాజీపేటకు విచ్చేసారు. గ్రామప్రముఖులు, యువజన కాంగ్రెస్ వారు ఘనమైన స్వాగతమిచ్చారు. కాంగ్రెస్ జండాలతో శోభితమైన సభాప్రాంగణం,

—తరువాయి 9-వ పేజీలో.



గూడూరు కాంగ్రెస్ అభ్యర్థి
శ్రీ యం. మునుస్వామి



కనుపూరుకాల్వ పారుదలకు సంబంధించి పి డబ్ల్యు డి శాఖవారిచే క్రొత్తగా తయారుచేయబడిన పటం. ప్రస్తుతం ఈ కాల్వ క్రింద 95 చెరువులకు నీటిపారుదల రెండవపంటలో కండ్లలేరులోపడు మిగిలిన నీటితో మనుబోలు, పిడూరు, కొల్లుకుదురు, కట్టువపల్లె, పిడూరుపాళెం, వెంకనపాళెం, బద్వేలి, గ్రామాలకు పారుదలవసతి కలుగగలదు.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

నాయకుల ఎలక్షన్ పర్యటనలు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య

10-2-62: ఉ. 7-30 నాయుడుపేట; 8-30 చిట్టమూరు పాలెం; 9-30 ముత్తుకూరు; 10-30 బ్రహ్మదేవం; మ. 12-00 చెన్నపల్లిపాలెం; 12-30 ఇందుకూరుపేట; 3-00 ఇస్కపల్లి; 3-45 అల్లూరు; సా. 5-00 కాత్తరాజపాలెం; 5-30 కోవూరు; 6-30 నెల్లూరు; 7-30 బుచ్చి; రాత్రి 9-30 కావలి.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి

12 తేది కడప జిల్లా నుండి ఆత్మకూరు వచ్చి అక్కడ నుండి వింజమూరు, ఉదయగిరి, మ. 3 గంటలకు నెల్లూరు పురమందిరంలో సభ; తర్వాత కావలి, కందుకూరుకు పోయెదరని తెలుస్తున్నది. వివరాలు తెలియవు.

శ్రీ సత్యనారాయణరాజు

కర్ణాటక రాష్ట్ర కాంగ్రెసు మంత్రి శ్రీ ఆల్లూరి సత్యనారాయణరాజు 17 తేది నెల్లూరు వస్తారు. ఆ రోజు సాయంకాలం 6-30 గం. నెల్లూరు సభలో ఉపన్యసిస్తారట. వారు ఆరోజు జిల్లాలో కూడా పర్యటిస్తారు.

పళ్ళంరాజు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. పళ్ళంరాజు (9 తేది) మధ్యాహ్నం నెల్లూరు వస్తున్నారు. రాత్రి 9 గంటలకు నెల్లూరు చిన్నబజారు సభలో ఉపన్యసిస్తారు.

'జమీన్ రైతు'పై కాలేజి విద్యార్థుల దాడి

3 తేది ఉదయం 10 గంటల సమయంలో నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థులు షుమారు 300 మంది 'జమీన్ రైతు' కార్యాలయంపై దాడి జరిపారు. టెలిఫోన్ రిసీవరు పగులగొట్టారు, టెలిఫోన్ తీగలు తెంపారు, పోస్టుకార్డు చింపారు, అందులోని కొన్ని కాయితాలు చింపివేశారు; కటారాలు, ఎలక్ట్రిక్ బల్బులను ధ్వంసం చేశారు; లైబ్రరీ పుస్తకాలను చింపివేశారు, కొన్ని ఎత్తుకొనిపోయారు; కార్యాలయాన్ని అమర్చి వున్న సంపాదకుని నివాసం తలుపులు విరగగొట్టారు; పూలకొట్టను కొలపాలు చేశారు; ఎదురుకడిన పనోయు సంపాదకుని పైన, మరొక వర్కరుపైన దెబ్బలు పోశారు. ఆఫీసులోని వారిపై రాళ్ళు రువ్వారు; కార్యాలయంలో యింకా విధ్వంసక కృత్యాలకు పూనుకునే లోగా విద్యార్థులను బలవంతాన నెట్టివేసి, తలుపులు వేయడం జరిగింది.

ముందు విద్యార్థులలో యిద్దరు ముగ్గురు సంపాదకునివద్దకు వచ్చి 2-2-62 సంచికలో సమ్మెను గూర్చి వ్యతిరేకంగా వ్రాసినది ఆక్షేపించారు. వ్యతిరేకంగా వ్రాయలేదనీ, విద్యార్థులకు అనుకూలంగానే వ్రాయబడిందని సంపాదకుడు వివరిస్తున్నాడు. అంతా రెండు నిమిషాలు కూడా సంభాషణ సాగలేదు. ఆ మధ్యలో ఒక విద్యార్థి రావడంతోనే టెలిఫోన్ రిసీవర్ చేతికి తీసుకొని, దురుసుగా మాట్లాడుతూ, తోటి విద్యార్థులను ప్రెస్ విభాగంలో ప్రవేశించమని ఆదేశించాడు. ఈ విద్యార్థి అంతకుక్రితం ఒకసారి వచ్చి వాగ్యుద్ధం చేసిపోయినవాడే. కాని దైవవశాత్తు ప్రెస్‌కు ఎలాంటి నష్టమూ జరగలేదు. విద్యార్థులు రెండుసార్లు దాడిజరిపారు. దాదాపు 40 నిముషాలసేపు విద్యార్థుల ఈ ముట్టడి జరిగింది. ఇంతసేపూ కార్యాలయంలోని వారు బయట ప్రపంచంతో సంబంధం లేకుండ వుండిపోవలసివచ్చింది. విద్యార్థి అందరూ వెళ్ళిపోయి, ప్రశాంతత నెలకొన్న తర్వాత పోలీస్ వచ్చింది.

యస్. పి. శ్రీ రంగయ్యనాయుడు, డి. యస్. పి. శ్రీ ప్రభాకరరావు, ఇన్‌స్పెక్టరు శ్రీ సూర్యనారాయణ, తాసిల్దారు శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు వచ్చి విద్యార్థుల విధ్వంసక కృత్యాలను తిలకించిపోయారు. తర్వాత, ఏజన్సీలలోని 'జమీన్ రైతు' ప్రతులను దౌర్జన్యంగా లాగుకొని, తగులబెడుతూ, చింపివేస్తూ, ఉత్సవంగా వైరవిహారం చేస్తుండిన విద్యార్థుల గుంపును యస్. పి. బృందం పెన్నంటి 36 మందిని; తర్వాత మరొక 11 మంది విద్యార్థులను అరెస్టుచేశారు. ఈ 47 మంది విద్యార్థులు ఆనాటి సాయంకాలమే కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ బెజవాడ ఆదిశేషారెడ్డిగారి పూచీపై విడుదల గావింపబడినారు.

2-2-62 తేది సంచికలో సమ్మెను గూర్చి మేము వెలిబుచ్చిన అభిప్రాయం—

"విద్యార్థుల కోర్కెలకు సమ్మతిస్తూ, విద్యార్థులపై ఎలాంటిచర్య తీసికోమని స్పష్టముగా హామీయిస్తూ ప్రకటనజేసి, రెండు నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రతిష్టంభనను పరిష్కరించవలసిందని, విద్యార్థుల విషయంలో ప్రతిష్ఠకు పోవలదని వైస్‌ఛాన్సిలర్ శ్రీ గోవిందరాజులుగారికి విజ్ఞప్తిజేస్తున్నాము"

ఇది విద్యార్థులకు అనుకూలమో, ప్రతికూలమో పాఠకులే గ్రహించగలరు. ఈ పరిస్థితులలో విద్యార్థుల ఈ అకృత్యాలకు వెనుక కారణం యేమిగావుంటుందో వూహించలేకున్నాము.

మాపై జరిగిన ఈ దాడికి గాని, నష్టానికి గాని మేము చింతించడంలేదు. కాని ప్రజాస్వామ్య పునాదికే సవాల్ చేస్తున్న ఈ దౌర్జన్య విధానపు వైఖరులు పెరిగిపోకుండా ప్రోత్సహించేవారిని గూర్చి మాత్రం మందలిస్తున్నాము.

కార్యదర్శి విచారం

'జమీన్ రైతు'పై విద్యార్థులు జరిపిన దుండగాలకు వి. ఆర్. కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ బెజవాడ ఆదిశేషారెడ్డిగారు తమ విచారాన్ని తెలియజేస్తూ, అవిధంగా ప్రవర్తించిన విద్యార్థులను క్షమించవలసిందిగా కోరుతూ, స్టూడెంట్సు యూనియన్ కూడా ఆ సంఘటనకు విచారాన్ని తెలియజేస్తున్నదని వ్రాశారు.

పరామర్శ

ఈ దుస్సంఘటనపై అనేకమంది మా మిత్రులు, శ్రేయోభిలాషులు స్వయంగాను, పోస్టుద్వారాను మమ్ము పరామర్శించారు. వారి ఆదరమునకు మా కృతజ్ఞత తెలియజేస్తున్నాము.

సమ్మె విరమించబడింది

వి. ఆర్. కాలేజి విద్యార్థులు డిశెంబరు 12 తేది ప్రారంభించిన సమ్మెను, ఫిబ్రవరి 7 తేది విరమించారు.

నెల్లూరు బజారు

పాత మొలగొలుకులు పుట్టి 1-కి		410— 0—0
క్రొత్త ,,	,,	330— 0—0
పాత మొ. బియ్యం 70 సే.		54— 0—0
క్రొత్తవి		45— 0—0

శ్రీ నెహ్రూ ప్రత్యేక విజ్ఞప్తి

(మొదటిపేజీ తరువాయి)

"నేను కాంగ్రెసువాదిని, ఆ సంస్థలో 50 సంవత్సరాలనుంచి వుంటున్నాను. దానితో పుట్టి దానితోపాటు పెరుగుతూ వచ్చాను. కాంగ్రెసుకన్న నా విశ్వాసం అచంచలమైనది. ఎందువల్ల? అది స్వాతంత్ర్యం సాధించింది. ఆ తర్వాత దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నది. మనదేశాన్ని అభ్యుదయపథంలో నడిపిస్తున్నది. ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా, దేశాన్ని కాపాడగలసంస్థ కాంగ్రెస్ ఒక్కటే. ఈ శక్తిసామర్థ్యాలు యితర పార్టీలకు లేవు." అన్నారు శ్రీ నెహ్రూ.

స్వతంత్రపార్టీ

స్వతంత్రపార్టీని గురించి మాట్లాడుతూ అది ముందుకు చూస్తూ వెనక్కి నడుస్తుందని శ్రీ నెహ్రూ విమర్శించారు. జాతీయ, అంతర్జాతీయ రంగాలలో కాంగ్రెసు చేసే ప్రతి దానిని ప్రతిఘటించడమే యీ పార్టీ కర్తవ్యముగా వుందన్నారు. స్వతంత్రపార్టీకి నిర్దిష్టమైన లక్ష్యంగాని, కార్యక్రమంగాని లేదని అన్నారు. ఈపార్టీ విదేశీయ శక్తులన్నిటిని ప్రోత్సహిస్తూ ఇండియా తిరిగి వెనుకకు నడవాలని కోరుతున్నదని స్వతంత్రపార్టీ "వైరుధ్య" పార్టీగా శ్రీ నెహ్రూ వర్ణించారు. ఈ పార్టీవారు ఏమి చేసేది చెప్పలేరనీ, యింతవరకు ఏమీ చేసింది లేదనీ, ధనవంతులలో ఏమి లేనట్లైతే వారికి కూడా తెలియదనీ, స్వతంత్ర పార్టీ చెప్పేది చూస్తుంటే దేశం యిలాంటి మార్పు లేకుండా వున్నచోటనే వుండాలని కోరుతున్నట్లు కనిపిస్తున్నదన్నారు శ్రీ నెహ్రూ.

కమ్యూనిస్టుపార్టీ

కమ్యూనిస్టు పార్టీ పోకడలనుగురించి మాట్లాడుతూ, కమ్యూనిస్టులు మనదేశంలోనే నివసిస్తున్నా, మా పురాత్రం రష్యా, చైనాల మీద వుంటుందనీ, అలాంటిపార్టీవల్ల దేశాభివృద్ధి జరగకపోగా, హానికృతదని శ్రీ నెహ్రూ విమర్శించారు.

భారతభూభాగంపై చైనా వారి దురాక్రమణ విషయంలో యీదేశంలోని కమ్యూనిస్టులు దేశద్రోహకర విధానాన్ని అవలంబిస్తున్నారనీ; చైనా చేసింది మంచిదేనని కొందరు కమ్యూనిస్టులు చెప్పగా, రెండు దేశాలు (ఇండియా—చైనాలు) పొరపాటు చేసినవని మరికొందరు కమ్యూనిస్టులు ప్రకటిస్తున్నారని శ్రీ నెహ్రూ అన్నారు.

కమ్యూనిస్టులు తాము విప్లవవాదులమనీ, మరి ప్రశక్తి లేని రాజ్యాంగాన్ని కోరుతున్నట్లు చెబుతారుగాని వీరు మరి సంస్థలతోను, సాంఘికంగా వెనుకబడియున్న స్వతంత్ర పార్టీతోను ఎన్నికలలో చేతులు కలుపుతున్నారనీ; దీన్నిబట్టే కమ్యూనిస్టులు ఎంత అవకాశవాదులో బోధపడుతున్నదనీ, యిలాంటి అవకాశవాదులకు వచ్చే ఎన్నికలలో ఎంతమాత్రం అవకాశమివ్వరాదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఆంధ్రకు అభినందనలు

ఇండియాతోపాటు ఆంధ్రప్రదేశ్ గూడ పురోగమిస్తున్నదనీ, యిటీవల కొన్ని సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధి ప్రశంసనీయమని; ఆంధ్ర రైతాంగం ఆదర్శప్రాయులని శ్రీ నెహ్రూ అభినందించారు.

ఆంధ్రులకు విజ్ఞప్తి

ఆంధ్రమహాజనులను వుద్దేశించి శ్రీ నెహ్రూ మాట్లాడుతూ యిలా అన్నారు.

"కాంగ్రెస్ సిద్ధాంతాలు, కార్యక్రమాలు నచ్చితేనే మీరు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయండి. లేకపోతే వద్దు. కాంగ్రెసుపార్టీ గత 14 ఏండ్లుగా దేశానికి అమోఘమైన సేవ చేసింది. సుస్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వాన్ని నెలకొల్పి, భారతప్రజల మహోత్తర పురోగతికి అవసరమగు సుస్థిరమైన పునాదులను కాంగ్రెసుపార్టీ నిర్మించింది.

"ఈ విషయంలో మీరు నాతో ఏకీభవిస్తే మీరు కాంగ్రెసుపార్టీని బలపరచండి. తప్పక కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి తోడ్పడండి." అని విజ్ఞప్తి చేశారు.



నిర్మల

వక్కపొడి

తూకంలో మార్పు

75 కిలోగ్రాములు రూ. 0—75

150 ,, రూ. 1—50

నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు - నెల్లూరు

టెలిఫోన్ : 280.



శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మగారి ఉదయగిరి సంచారంలో ఒక సభకు హాజరైన వేలాది స్త్రీ పురుషులు

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారి దిగ్విజయ సంచారం

నందిపాడు, ఉదయగిరి నియోజక వర్గాలలో అపూర్వోత్సాహం : కావలిలో 10 వేలమందితో సభ

2 తేది నుండి 6 తేది వరకు శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మగారి ఉదయగిరి, నందిపాడు నియోజకవర్గాలపర్యటన దిగ్విజయంగా సాగింది. కార్యక్రమం 38 గ్రామాలకు ఏర్పాటైతే, దారిలో ప్రతి గ్రామంవారు ఆమెకు స్వాగతమిచ్చి, కాంగ్రెసుకన్న, శ్రీ గోపాలరెడ్డి గారికన్నవున్న తమ శ్రేయాభిమానాలను చాటుకున్నారు. ప్రతిసభకు వేలాది ప్రజలు వచ్చారు. ముఖ్యంగా పురుషులకన్నా ఎక్కువ మంది హాజరైన స్త్రీల సంఖ్య ఉదయగిరి చరిత్రలోనే అసాధారణమైనది. సభలు అర్ధరాత్రివరకు జరిగాయి. ముందు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రధానిగారి కాంగ్రెసు సందేశాన్ని చదివారు. కాని ప్రజల ఉత్సాహాన్ని చూచినతర్వాత, ఆమె ఆశువుగా ప్రసంగించ మొదలిడారు. శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ గోరాబత్తిన తిమ్మయ్య గారల ప్రసంగాలు జనాకర్షణీయంగా వుండినవి.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారి కావలి పర్యటన 7 తేదినుండి జరుగుతున్నది. 7 తేది సాయంకాలం కావలిలో జరిగినసభ అపూర్వమైనది. పదివేలమందికిపైగా ప్రజలు హాజరైనారు. అంతే రాజాజీసభకు రెట్టింపుగా ప్రజలు వచ్చారన్నమాట. సభకుముందు ఊరేగింపు జరిగింది. దారిపొడవునా వేలాది ప్రజలు చూడటమేగాదు, పుష్పవర్షం కురిపించారు. న్యాయవాది శ్రీ కనుమర్తి వెంకటనారాయణగారి అధ్యక్షతన జరిగిన సభలో కవయిత్రి శ్రీమతి తుమ్మూరు లక్ష్మీకాంతమ్మ అనర్గళంగా ప్రసంగించి, కాంగ్రెసును గెలిపించవలసిందిగా కోరారు. శ్రీమతి టి. ఎన్. అనసూయాదేవి అరగంటసేపు కాంగ్రెసుఆశయాలను, త్యాగమయ చరిత్రను వివరిస్తూ చక్కగా మాట్లాడారు. పిమ్మట శ్రీమతి బెజవాడ లక్ష్మీకాంతమ్మగారు తన భర్త శ్రీ గోపాలరెడ్డికి విజయం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తిచేశారు. గుంటూరు కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ వడ్డి సుదర్శనం, శ్రీ తెల్లాకుల జాలయ్యగారలు ప్రసంగించారు. కాంగ్రెసుకు, శ్రీ గోపాలరెడ్డిగారికి ఓటుచేసి అఖండ విజయం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మాండమైన ఈ సభను చూచి ప్రత్యర్థులకు కన్నుకుట్టింది కాబోలు, సభజరుగుతున్న సమయంలో ఒక పూరిపాక దగ్ధమయిపోయింది. కాని సభలోని ప్రజలెవ్వరూ చలించలేదు. కొందరుపోయి ఆర్పివచ్చారు. మంటలు ఇల్లంతా ఆక్రమించేసి, తర్వాత ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లుంది.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారి కావలిసభ కాంగ్రెస్ వాదులలో నూతనోత్సాహాన్ని కల్గించింది. కాంగ్రెస్ దిగ్విజయానికి ఇది సూచనగా భావింపబడుతున్నది.

—మా కావలి విలేఖరి.



శ్రీమతి లక్ష్మీకాంతమ్మ కాంగ్రెస్ సందేశాన్ని వినిపిస్తున్నారు. చెక్కున చెయి చేర్చివున్న ఆమె శ్రీమతి అమ్మన్నరాజా. శ్రీ గోపాలరెడ్డి రూపపటాన్ని గూడా చిత్రంలో చూడవచ్చు.

కొండయ్య గెలుపు నా గెలుపు

ఏ. సి. ఉద్ఘాటన : తన అభిమానులందరూ కొండయ్యకు ఓటుచేయాలని విజ్ఞప్తి

"ఇప్పటినుంచి ఢిల్లీవరకు నెల్లూరుఅంటే ఏ. సి. అని అందరూ అనుకుంటున్నారు. శ్రీ బి. సి. కొండయ్య గెలిచినా, ఓడినా ప్రతిష్ఠ, అప్రతిష్ఠ నాకే అన్వయిస్తుంది. కొండయ్య మంచివక్త. మన జిల్లాకు తగిన అభ్యర్థి. సేవచేయగల తీవ్రగలడు. కాబట్టి నా అభిమానులందరూ శ్రీ కొండయ్యను తప్పక గెలిపించాలి." అని యీ నెల 3 తేది రాత్రి నవాబుపేటలో జరిగిన కాంగ్రెసు ప్రచార సభలో కాంగ్రెసు నాయకులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఉద్ఘాటించారు.

"శ్రీ నారాయణరావును ఓటుచేసి ప్రతిపక్షాలను కాంగ్రెసుకు ఆటంకాలుచేసినట్లవుతుంది. ఈ విధానం కమ్యూనిస్టులకు అనుకూలమవుతుంది. స్వతంత్రపార్టీవారి దుష్టపోటుతో కాంగ్రెసును దెబ్బకొట్టి పాడుచేయాలనే దుర్బుద్ధితో శ్రీ నారాయణరావుగారు ఓటు కోరుతున్నారు" అని ఈ సభలో శ్రీ ఏ. సి. విజ్ఞప్తి చేశారు.

నెల్లూరులో యింతవరకు కాంగ్రెసు తరఫున కమ్యూనిస్టులకు పోటీచేస్తున్నట్లు కమ్యూనిస్టుల ఓటర్లను చీల్చకుండా తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్రంలో, ఆర్మూరులలో కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్రపార్టీని వ్యతిరేకిస్తూ, తమకు తామే కాంగ్రెసును బలపరుస్తున్నామనీ, తమను బలపరచవలసినదిగా ఏనాడూ కాను కమ్యూనిస్టుపార్టీని కోరివుండలేదనీ, తానెటువంటి పరిస్థితులలోను, నెల్లూరులో నేగాదు మరి ఎక్కడగాని కమ్యూనిస్టులకు సహకారం ఇవ్వననీ, స్పష్టం చేస్తున్నాననీ; కోరని సహాయాన్ని కాంగ్రెసువారిలో విభేదాలు కలిగించి, వారిని నిరుత్సాహపరచుటకు కమ్యూనిస్టులు పన్నిన ఎత్తుగడలకు మోసపోవద్దని ఓటర్లను శ్రీ ఏ. సి. కోరారు.

తర్వాత శ్రీ పెనుబోలు సుబ్బయ్యగారు మాట్లాడుతూ శ్రీ బి. సి. కొండయ్యగారిని తాను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాననీ, ఎట్టి పరిస్థితులలోను శ్రీ కొండయ్యకే బలపరచి గెలిపించవలసిందిగా తమ అభిమానులందరికీ ప్రత్యేకంగా ప్రార్థించాలని కోరారు.

పిమ్మట కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. సి. కొండయ్యగారు మాట్లాడారు.

—వి. వి.

కోలగట్ల వింత సంఘటనలు

అత్మకూరు తాలూకా కోలగట్ల గ్రామవాసురాలు కొండాల తిరిపెమ్మ భార్య పెంచలమ్మ — మూక్కు, చేతులు లేకుండ; నోటిలో ఒకకన్ను, కాళ్లు, నోరుగలిగిన వికృతాకారంతోవున్న శిశువును కన్నది. గంట అనంతరం ఆ వింత శిశువు ఒక్క కేక పెట్టి అసువులు బాసింది.

• • •

కొండ్రెడ్డి బాలింత ఒక రెడ్డియువతికి 3 తేది మధ్యాహ్నం 1 గంట సమయంలో గ్రామానికి తూర్పుగా పొలంలో గడ్డికోయుచుండగా తటాలున ఒక్కింత దేవకన్యవంటి ఒక స్త్రీ అకస్మాత్తుగ వచ్చి మాట్లాడిందనీ; ఇంతలో బంగారు రెక్కలతో మరొకకన్య వాలిందనీ, వారిరువురు సంభాషించుకుంటుండగా, ఆ యువతి భయంతో నుంచొని వణకసాగిందనీ, ఒక గంట వరకు ఆమెకు ఆ దరి దాపులకు రాలేదనీ, తర్వాత జరిగిన వృత్తాంతమంతా చెప్పలేనని తెలుపుతున్నది.

కోర్టుప్రకటన—సవరణ

2-2-62 తేది జమీన్ రైతు 11-వ పేజీలో ప్రకటించిన జిల్లా మున్సిఫు కోర్టు ప్రకటనలో సూట్ నెంబరు S. C. 153/39 అని వున్నది. అది పొరపాటు S. C 153/59 అని చదువుకొనవలెను.

—ఏ. పార్థసారధి - అడ్వకేటు.

రెడ్డి & కో. - ప్రకటన

మా నెల్లూరు బ్రాంచి ఆఫీసులో ఫోటోగ్రఫీ పనులు నేర్చుకుంటున్నవారు, నేర్చుకోదలచువారు పలువురు ఉద్యోగాల కొరకు విచ్చేసి వెళ్లారు. వారికి, మా హెడ్ ఆఫీసు గోపాలపురం యందు శిక్షణ ప్రారంభించబడినట్లు తెలియజేయడమైనది.

రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు)
H. O. గోపాలపురం, (తూర్పు గోదావరిజిల్లా)

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 225 of 1960.

బొర్రా అంకయ్య ... —వాది.
(3) దందు వెంకటమ్మ వగైరా - చేజర్ల - ఆత్మకూరు తాలూకా —ప్రతివాదులు.

ఆయుధాలవల్ల బాకీగాను వాది యీ నెంబరు దావా తెచ్చియున్నాడు. యీ నెంబరు 3-వ ప్రతివాదికి నోటీసు గాను 14-2-1962 తేది పున్నది గాన, సదరు తేది సగలు 11 గంటలకు యీ కోర్టుకు హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలయును. లేనియెడల ఏకపక్షముగా తీర్మానించబడును.

— పి. వి. రమణారెడ్డి, వాదిఅడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 465 of 1959.

Sec. No. 4004 of 1947 M. S. O.

వడ్లమూడి శేషమ్మగారు —డిక్రీహోల్డరు.
వడ్డెంగుంట వెంకటసుబ్బయ్య—ప్రతివాది.

కోర్టు వేలము ప్రకటన:- యీ నెంబరు ప్రతివాది తాలూకు యీ క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని యీ కోర్టువారి యెదుట 26-2-62 తేదిన వేలం వేయబడును.

షెడ్యూలు:- ఆత్మకూరు సబ్ డి. చేజర్ల పరగణ దాకా, ఐనా గానొక్క గ్రామంలో స. 160 రు. కట్టా మెట్ట పర్వే రు. 654 లు, యెం 5-50 టులో ప్రతివాదికి సమేప్పిన హక్కు అనుభవములో యెం 1-37½ సెంట్లు.

—పర్తారుపాట రూ. 600/- లు.
—జి. వి. సుబ్రహ్మణ్యం, డిక్రీహోల్డరు అడ్వకేటు

కావలి సబ్ కోర్టులో

E.P. 224 of 61. N.O.S. 262 of 50.
శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం, మూర్తి వరం బట్రిపోలు ; మద్ది శేష చిదంబ్రహ్మయ్య వగయిరాలు —D. H. R.—(P. H.)
(2) పిడూరి రంగయ్యవగైరా—ప్రతివాదులు.

నోటీసు:- ఇందువల్ల యావన్మందికి తెలియ జేయునది యేమనగా:- యీ నెంబరుకు దయచే క్రింద పుదహరించిన షెడ్యూలు దాఖలా 2-వ ప్రతివాది తాలి స్థిరాస్థిని పై కోర్టువారిచే 5-3-62 తేదిన బహిరంగముగా వేలము వేయ బడును. ఆ ఖరు పాటదారుమీద పాట తెగ గొట్టబడును. తక్కినవి యామిలు పాటదారు పై వంతు పాట మొత్తం దిపాజిటు చేయవలెను.

— ఆస్తి షెడ్యూలు —

నెల్లూరుజిల్లా కావలి సబ్ రిజిస్ట్రీలో చేరిన ముప్పవరం గ్రామంలో 2-వ ప్రతివాదికి హక్కుగా సర్వే నెంబరు 413 రు మెట్ట దాఖలా కోయ మెట్ట పర్వే రు 162/1 లు యెం 6-47 సెంట్లు భూమి.

—పర్తారుపాట రూ. 6500/- లు.
—యం. గృష్ణమూర్తి, వాదిఅడ్వకేటు.

రిపబ్లిక్ దినోత్సవం

కోవూరు

కోవూరు తాలూకాఫీసు ఆవరణంలో రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరిగింది. అధికారులు, అనధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కోవూరు తాసిల్దారు శ్రీ ఇ. బాబురావుగారు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కోవూరు పురవీధులలో గొప్ప వూరేగింపు సాగింది.

బడిపిల్లలకు, పట్టణాలలో మిఠాయిలు పంచబడింది. —ఓ. వి.

కామేపల్లి

స్థానిక మాధ్యమిక పాఠశాలలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో, డాక్టర్. యస్. కరముల్లా జాతీయపతాకమును ఎగుర వేశారు. జాతీయ నాయకుల చిత్రపటములు ఊరేగించబడినవి. శ్రీ పి. వెంకట్. సింగయ్య గారు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు పెద్దలు ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. కోటయ్యగారు వందనసమర్పణం చేశారు. —ఓ. వి.

సిద్ధనకొండూరు

స్థానిక జిల్లాబోర్డు మాధ్యమిక పాఠశాల ఆవరణలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా హెడ్మాస్టరు శ్రీ పి. రామకృష్ణయ్య జాతీయపతాకావిష్కరణ గావించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీయుతులు బి. యల్. వరసింహయ్య, బి. రాధాకృష్ణయ్య, గ్రామ పెద్ద శ్రీ గంగినేని కోదండరామయ్యగారలు ఉపన్యసించారు. బాలబాలికల వినోదప్రదర్శన జరిపారు. మిఠాయి విజయలక్ష్మీ సంగీత కచ్చేరి జరిపింది. వి ద్యార్థి శ్రీ దేవదానం బహుమతులిచ్చారు. —ఓ.వి.

బోగోలు

యువజన కాంగ్రెసు అధ్యక్షులు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో శ్రీ బి. వి. కృష్ణయ్య జాతీయపతాకావిష్కరణం చేశారు. శ్రీయుతులు వేమిరెడ్డి అయ్యపరెడ్డి, దేవిరెడ్డి కోదండరామరెడ్డిగారలు పాల్గొన్నారు.

ఆనాటి సాయంకాలం జరిగిన బహిరంగ సభకు శ్రీ కిష్కింధవు రామరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆటలపోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచారు. —టి. రమణారెడ్డి.

అత్తివరం

పెంటగిరితాలూకా అత్తివరంగ్రామంలో ౨౬ 26 తేది రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో గ్రామకరణం శ్రీ మూరాని శరదేశ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావించారు. గ్రామ మున్సఫ్ శ్రీ ఎద్దుల రామారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో దేశాభ్యుదయాన్ని వివరించిరి. ఏలేటి శేషలక్ష్మి, శ్రీ డి. జానకిరామ్, రిపబ్లిక్ స్ఫూర్తి శ్రీ అంకయ్య, శ్రీ పాలూరు రమణారెడ్డి, గురుమూర్తి కృష్ణారెడ్డిగారలు, ఉపాధ్యాయులు శ్రీ ఇ. సుబ్బయ్య, శ్రీ హెచ్. శ్రీనివాసులు ప్రసంగించారు.

చామదల

స్థానిక జానియర్ బేసిక్ పాఠశాల ఆవరణంలో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. శ్రీ కొండారెడ్డి మునసబు రెడ్డి జాతీయపతాకం జరిపారు. జాతీయనాయకుల పటాలు ఊరేగించబడ్డాయి. సాయంత్రం జరిగిన సభకు శంకరయ్య అధ్యక్షుడు శ్రీ కొండారెడ్డి బాలురెడ్డి అధ్యక్షతవహించింది. పిల్లలకు బహుమతులు పంచారు. మున్సబ్ శ్రీ కొండారెడ్డి బిరారెడ్డి, గ్రామ ప్రెసిడెంట్, కరణం ప్రస్తుతం

స్పెక్టరు శ్రీ జి. రమణారెడ్డిగారలు పాల్గొన్నారు. —ఓ. వి.

చిరమన

చిరమన గ్రామంలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రివెన్యూ ఇన్స్పెక్టరు శ్రీ కె. పోలయ్య జాతీయపతాకావిష్కరణం జరిపారు. రిపబ్లిక్ దిన ప్రాముఖ్యతను గురించి శ్రీ పోలయ్య, ఉపాధ్యాయుడు శ్రీ వెంకయ్య ప్రసంగించారు. పంచాయతీఅధ్యక్షుడు శ్రీ బండి వెంకటయ్య, గ్రామకరణం శ్రీ అన్న దాత రామయ్యశాస్త్రిగారలు, ప్రభుత్వవైద్యుడు శ్రీ అప్పలాచారిగారలు ఉన్నవారిని జయ ప్రదంచేశారు. ఆటలపోటీలలో గెలుపొందిన వారికి మున్సబ్ శ్రీ కందర్ల వెంకటసుబ్బయ్య గారుకు బహుమతులు పంచారు. —ఓ. వి.

తలుపూరు

స్థానిక మాధ్యమిక పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో శ్రీ పేటాకు పంచాయతీసభాధ్యక్షుడు పతాకోత్సవం జరిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసంగించారు. గ్రామములోని పెద్దలందరు సభకు హాజరైరి. పిల్లలకు మిఠాయి, మిఠాయిలు ఇచ్చారు.

గురువాజిపేట

పిలికంట్ల సంబరాలతోపాటు, గురువాజిపేట గ్రామ యువజన కాంగ్రెసు సమితి యాజమాన్యమున జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో శ్రీ తెలగాకుల కృష్ణశాస్త్రి గారు జాతీయ పతాకమును ఆవిష్కరించారు.

శ్రీ డి. వి. వరసింహాచార్యులు అధ్యక్షతన జరిగిన సభలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పలువురు కార్యదర్శి చెంచాది వెంకటేశ్వర్లు, శ్రీ చన్న గోరయ్యగారలు ఉపన్యసించారు. వెయ్యిమంది ప్రజలు పాల్గొన్నారు. —ఓ. వి.

బుచ్చిరెడ్డిపాళెం

బ్లాక్ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కె. వెంకట్రామారెడ్డి జాతీయపతాకావిష్కరణం గావించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఊరేగింపు జరిగింది. డాక్టరు చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. మ్యాజిక్ ఇన్స్పెక్టరు శ్రీ వెంకటరెడ్డి, టీచరు శ్రీ యస్. యల్. నరసింహం, బి. డి. ఓ. శ్రీ పై శ్రీరామారావు ప్రభృతులు పున్యసించారు —నుబ్బారావు.

పంచాంగం

గ్రహావయోగనివృత్తి

మార్చి 6 వ తేదితో రాబోవడానికి గ్రహస్థితి వరవవైలిలో యుండగలదు.

ఫిబ్రవరి తిథులు

10 శని	షష్ఠి	సా. 5— 4 గం. వ	
11 ఆది	సప్తమి	మ. 3-12 గం. వ	
			రథసప్తమి
12 సోమ	అష్టమి	మ. 2— 0 గం. వ	
13 మంగళ	నవమి	మ. 1— 8 గం. వ	
14 బుధ	దశమి	మ. 12-38 గం. వ	
15 గురు	ఏకాదశి	మ. 12-40 గం. వ	
16 శుక్ర	ద్వాదశి	మ. 1-20 గం. వ	

—విస్సగర్ధ వెంకటేశ్వరశాస్త్రి.

శివారెడ్డి పద్యాలు

బుచ్చి నియోజకవర్గము

బుచ్చి నియోజకవర్గము
అధ్యము కాంగ్రెసైంది, అయ్యోపాపం
కృష్ణవుణుటు చేయుచు
కొచ్చింది తీరాలకాలు యుకలాభంలా.

అస్లితేమ పెయ్య అజాదార్లెచ్చెరింది
మూస్తరైతే చదివి మంచిధాన్య
సీకపిల్లురావు సీకైయు శక్తియు
వరకే, నీదుగెలువు పట్టిరూట.

మనమూర్ఖ్యులోని మత్లోకవచ్చాయు
తేరవోని నిగ్గుచేర్చిరాము
ఎన్నికల్లాకల్లు పున్న మాపిల్లన్ని
జానదాటుకింది నాయన్నలార.

ఇనమడుగు జెండ

కమ్యూనిష్టుజెండ గట్టాడు యూపుర్లో
రక్తమిూద ఎవరో రాత్రివేళ
దాన్నికట్లజాడి అన్నయ్య జనవాడ్డి
తల్లక్రిందులాయె పల్లమందు.

పాదు కమ్యూనిష్టు పార్టీకి ఓటిచ్చి
మరిసి యింతవరకు యువమడుగులో
పుట్ట, కంకరన్న పాఠపాటుబడకాక
పాంగాకా దానిపంగ చేసి.

కొండపి

కొండకంబెట్టేటు కొపదాక కాంగ్రెసు
పీమిపోవా శాదియుర్దులంటు
వెంచురామశాస్త్రు పెన్మెంది చేయర
అయనంటె ప్రజలకిష్టమైన క్షే.

పార్లమెంటుసీటు

హైకమాండుమంత్రి అంధ్రమాతేశ్వరమ్మ
పాటితెనేటి పజ్జుండు
గోకలయ్య పెండ్లుగోరాడు విశ్వాన్ని
యుట్టిపాద్యకాక పింక రాదు.

ఎకటివ్వక్తియూత్రే పేమంత రెడ్డోడి
కాదు, కాని కొంతకైనవమంది
యూయన్న అయ్యనుర్థ యూ శారత్యూలు
మినుకుకాగ తెలుసు మిత్రులార.

కాంగితేసు అతర కల్పతూమిూకమ్మ
అడిమిగొట్టిటట్టు అ పుత్రులక్ర
తెనెలోటుకేత్తు తేవాటి భివృద్ధి
మూంచుకొరితిచూరి మిత్రకోట్లు.

సూళూరుపేట

సూళూరుపేట విపయమై
రాలామందచీకాకు సమయమురాలా
పోలా, సిద్ధము నాయుడు
కాలముచాగుంది గెలుపు ఖాయము.

బద్దపూడిరెడ్డి వద్దంటె వినుతోడు
పద్దతోడు, మాటపాతిగోడు
కలుపులేటితాల్చి కంకణముకట్టాడు
రాదు చేతులోకి వోటుకాడు.

రాపూరు

పెట్టికాడువిక్య పెట్టితేస్తాడి
కిరపజాయుతోసి క్రింద పైన
మంటతేసికాడు మూసుంటు, రాపూరు
అగ్గి గోక్రైంది అక్కట.

రంగుమూడ్యులోని రాపూరు కమ్యూను
మాటతెస్పికాక మూలనేదు
ఎన్నికల్లాశపు ఏ. పి. వి గెల్చింది
తియగాడు యూక తియనుతేమ.

ఎలక్షన్ వార్తలు

(5-వ పేజీ కొరవ)

సంస్కారాలతో, కాంగ్రెస్ నైతికాదాలతో ప్రతిధ్వనించిపోయింది.

శ్రీ వలివారి వెంకటేశ్వర్లుగుప్త, శ్రీ సుబ్బారెడ్డి హ్యాండ్‌మిస్ట్రా, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, పులి వెంకటరెడ్డిగార్లను ఎన్నుకోవాలని విజ్ఞప్తిచేస్తూ, కాంగ్రెస్ సంస్థ ప్రాశస్త్యాన్ని వివరించారు. శ్రీ పులి వెంకటరెడ్డి, కాంగ్రెస్ చరిత్రను, సేవను వివరించి, శరను, డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారికి ఓట్లిచ్చి గెలిపించవలసిందిగా విజ్ఞప్తిచేశారు. శ్రీ సుబ్బారెడ్డిగారు కాంగ్రెస్ అభ్యర్థులకు విజయం చేకూర్చవలసిందిగా కోరుతూ, గ్రామస్థులు కోరిన విద్యుచ్ఛక్తి పరవళ్ళ విషయంలో శక్తి వంచన లేకుండా సహాయపడగలనని వాగ్దానంచేశారు. "కాంగ్రెస్ అభ్యర్థులకే విజయం చేకూర్చాలి" అనే నినాదాలతో సభ ముగిసింది.

—యువజన కాంగ్రెస్.

మునుస్వామినే గెల్పించండి:

విజ్ఞప్తులు

శ్రీ కద్రి ఆది శేషయ్య యిలా విజ్ఞప్తి చేస్తున్నారు:

"మిత్రుల ప్రోత్సాహముతో గూడూరు నియోజకవర్గ శాసనసభ స్థానానికి కాంగ్రెసుకు దరఖాస్తు చేశాను. రాష్ట్రీయ కాంగ్రెస్ నాకే సిఫారసు చేసింది. కాని అఖిలభారత కాంగ్రెస్ శ్రీ మేర్లపాక మునుస్వామిని అభ్యర్థిగా నియమించింది. ఇందులో బాధపడవలసిన విషయం ఏమిలేదు. సంస్థను దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్ విజయానికి అందరూ తీవ్రమైన కృషి చేయాలి. కాగ్రెస్‌యోధులైనా, హితైషులందరూ కూడా సంస్థ విజయానికి కృషి చేయవలెనని మనవి చేస్తున్నాను. వ్యక్తులకు ప్రాధాన్యము యివ్వకుండా, కాంగ్రెస్‌కు అఖండవిజయం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

• • •

కాలిరెడ్డిపాలెం పంచాయతీసమితి ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. ఆర్. గోపాలరెడ్డి బి. ఏ. (ఆనర్స్) యిలా విజ్ఞప్తిచేస్తున్నారు:—

"గూడూరు నియోజకవర్గం మొదటినుండి కాంగ్రెస్‌కు కట్టుగొయ్య. శాసనసభకు యీసారి కూడా, ఉన్నాహవంతుడు, విద్యాధికుడైన యువకుడు, మునుస్వామిని; పార్లమెంటుకు సహృదయుడు, కట్టర్ దుర్జా శ్రీ బి. అంజనప్పను కాంగ్రెస్ సంస్థ తన అభ్యర్థులుగా నియమించింది. కాబట్టి కాలాలోని ప్రతి కాంగ్రెస్‌వాది వీరి విజయానికి గట్టిగా కృషి చేయడం అవసరం. వీరివిజయమే ప్రజాప్రభుత్వ విజయంగా భావించవలసిందిగా మనవిచేయుచున్నాను."

నెల్లూరుజిల్లా పేరును ఢిల్లీలో నిల్పండి

గొట్టెంగల్లుగ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ మక్కెళ్ళ చినరామయ్య శ్రీ బెజవాడ గోపాలరెడ్డి (కాంగ్రెస్) – శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారల అభ్యర్థిత్వాలను పోలుస్తూ, కటువైన పదజాలంతో, చురుకైన వాక్యాలతో ఒక వ్యాసం వ్రాశారు. అదంతా ప్రచురించలేం గాని, ఆ వ్యాసాంశాన్నిమాత్రం దిగువ యిస్తున్నాము—

"గోపాలరెడ్డిగారి యోగ్యతల్ని గూర్చి ఓర్వలేక శ్రీ రామచంద్రారెడ్డిగారు కడరాని పాట్లు పడడమే గాని, వీరు గెలిచి చేయగలిగేదేముంది? దర్పిష్ఠి అభివృద్ధి నిరోధకుల అక్రమాటమైన ఈ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారికి ధరావత్తుకూడా దక్కకుండా ఓడించి ప్రతిభావంతుడుగా ఖ్యాతి కలిగిన పోటీకి నిలిచిన అవకాశాన్ని ప్రశ్నించండి. విరేడి, విద్యా, నిద్యావంతుడు, ఉన్నతాదర్శమూర్తి, ప్రజాసేవకుడైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి దిగ్విజయాన్ని చేకూర్చి, నెల్లూరుజిల్లా పేరును ఢిల్లీలోనిల్పవలసిందిగా కోరుతున్నాను."

కందుకూరు సవాల్

26.1.62 తేది 'జమీన్ రైతు'లో కందుకూరు నియోజకవర్గంలో కొన్ని గ్రామాలు కమ్యూనిస్టులకూడా ఒక విలేఖరి పంపినవార్తపై కందుకూరు తాలూకా స్వతంత్రపార్టీవారు ఒక సవాల్ పత్రాన్ని ప్రకటించారు.

ఎన్నికలలో ఎవరి కరితలవలు, ఎవరి అంచనాలు, ఎవరివార్తలు సారికి. ఎన్నిక ఫలితాలు తెలిసినపుడు ఆ వార్తల విలువను పాఠకులే నిర్ణయించుకోగలరు. అందువల్ల యిటీవి సవాళ్లు అనవసరం.

హాస్యాస్పదం!

కొండపి నియోజకవర్గంలో జనసంఘం అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ సంగం కాబు గారు సింగరాయకొండ, ఉలవపాడు, పొన్నూరు, పెదారికట్ల, తర్లుపాడు, దర్శి, కార్లూరు మొదలగు గ్రామాలలో హైస్కూల్లు పెట్టించినట్లు ఒక కరపత్రం ప్రకటించుకున్నారు. ఇది చాలవరకుమేలు! కావలి కాలేజి, నెల్లూరు పాలిటెక్నిక్ వంటి సంస్థ లనుకూడా తానే నెలకొల్పినట్లు ప్రకటించుకున్నారుకారు!!

పూర్తికాలం ప్రభుత్వోద్యోగంలోవుండి రిటైర్ అయిన యీ సంగంబాబు, తాను ఏవి వుద్యోగాలు చేసింది చెప్పుకోవడం బాగానే వుంది గాని; తనకు సంబంధంలేని విషయాలను తానే చేసినట్లు ప్రకల్పాలు చెప్పుకోవడం హాస్యాస్పదం. జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ చెందురామాజాయుడుగారి కృషివల్ల ఇవి ఏర్పడినవని, దీనికి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారి ప్రోత్సాహ సహకారాలున్నవనేది తెలియనివారు లేరు. సంగంబాబుగారు యికనైనా యిలాంటి నిరాధార ప్రచారాలకు పూనుకొనకుండడం బాగుంటుంది.

—పి. బి. యస్. చౌదరి.

శ్రీ గొట్టిగుండాల వెంకట్రామరెడ్డి విజ్ఞప్తి

శ్రీ గొట్టిగుండాల వెంకట్రామరెడ్డి (మిడూరు) గారు రాపూరు ఆత్మకూరు నియోజకవర్గ ఓటర్లకు ఈ క్రింది విజ్ఞప్తి గావించుచున్నారు. :-

"ఆత్మకూరు, రాపూరు నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులకు నూటికి 75 ఓట్లు రాగలవు. ఇది యదార్థము. అతిశయోక్తి గాదు"

"ఆత్మకూరు అభ్యర్థి శ్రీ ఆనం సంజీవరెడ్డి మన శాసనసభ్యుడుగా చేసినసేవ మరి యే శాసనసభ్యుడు తన నియోజకవర్గానికి చేసి వుండడు. రాపూరు అభ్యర్థి శ్రీ ఏ. సి. సీనుడు; శాసనసభలో తప్పక వుండవలసినవాడు. కావున పై రెండు నియోజకవర్గాలవారు కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటు చేయవలసిందిగా కోరుతున్నాను. స్వతంత్రపార్టీ అభ్యర్థులకు యిచ్చేఓట్లు వృథాలని మనవిచేయుచున్నాను.

"ఆత్మకూరు నియోజకవర్గములోను, రాపూరు నియోజకవర్గములో చేరిన [illegible] వాయిదాల్లో [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

—కొరవ 10-వ పేజీలో.

కాంగ్రెస్‌కె ఓటిచ్చి గెలిపించరా!

*** శ్రీ మల్లెమాల సుందరరామరెడ్డి ***

చేయెత్తి కాంగ్రెసుకు జైకొట్టరా !
కాంగ్రెసుకె ఓటిచ్చి గెలిపించరా !
జీవచెడిన జాతికి జీవమ్ముపోసింది
భారతోర్వికి దాస్యబంధమ్ము బాపింది ॥చే॥

రాజాధిరాజులకు రాజమార్తాండులకు
స్వాతంత్ర్య భారతిలో స్థానమ్ములేదని
నొక్కివక్కాణించి పెక్కుసంస్థానాల
పూనికతొ తృటిలోన లీనమ్ముజేసింది ॥చే॥

రైతుశ్రేయోరామ రాజ్యనిర్మాణమే
గమ్యమునిభావించి, కంకణము ధరియించి
దారికడ్డముజ్నన్న దారివిధానమ్ము
ఒద్దుబాబోయని రద్దుజేసేసింది ॥చే॥

ప్రజలసౌభాగ్యమే పరమావధిగనెంచి
తారతమ్యము మనలో తగ్గింపయోచించి
సోషలిస్టుసమాజ సూత్రమాధారముగ
భూసంస్కరణబిల్లు చేసిచూపించింది ॥చే॥

కోట్లకొద్దీధనము గ్రుమ్మరించియు యెన్నొ
ప్రాజెక్టులనుగట్టి పాడుబడియున్నట్టి
చేలుసాగుకుదెచ్చి శీఘ్రకాలములోనె
తిండిగింజలకొఱత దీర్పుమేల్‌గూర్చింది॥చే॥

జాతీయ సంపదను సత్వరముగాపెంచ
సమకట్టి యెందరినొ సహకారమర్థించి
భారీపరిశ్రమల పాదుకొల్పియనేక
వస్తువుల దిగుమతికి స్వస్తిజెప్పింది ॥చే॥

ఎన్నిపోస్టాఫీసు లెన్నెన్నిహైస్కూళ్ళు
ఎన్నిరహదారుల నేర్పాటుజేసింది
ఏకరువుపెట్టగానేల? ముమ్మాటికి
కాంగ్రెసే మనదేశ కళ్యాణదాయకము॥చే॥

అంటరానితనాన్ని మంటగలిపినపార్టి
బంజర్లు పేదలకు పంచిపెట్టినపార్టి
అభ్యుదయపథమందు నధిగమించెడుపార్టి
కాంగ్రెసేమాపాలి కల్పతరువనిచెప్పి ॥చే॥

సత్యమేజయమని శాంతి మాధ్యేయమని
చాటుచూజగతిలో సర్వమానవులచే
కర్పూరహారతులు గైకొన్నధీశాలి
నెహ్రూమహాశయుడు నేతగాగలసంస్థ ॥చే॥

ఓటువేసేముందు ఒక్కపరి గతమెల్ల
సింహావలోకనము జేసికాడెద్దుల
గుర్తుమీదనుముద్ర గొట్టినబిడ్డలు
పిక్కటిల్లేలాగు భేరిమ్రోగించరా ॥చే॥

జమీన్ రైతు
సంవత్సరచందా రూ. 10—00
6 నెలలకు రూ. 6—00
6 నెలలకు తక్కువ పంపబడదు

మన్నికగల పెనాలకు

గ్యారంటీ రిపేర్లకు
పెన్‌కార్నర్, నెల్లూరు

ఏజంట్లు కావాలి
నెల్లూరులో మా తేలుమందు ఔషధం విక్రయించుటకు ఏజంట్లు కావాలి.
సంకేతం : తేలుమందుడిపో
తణుకు. (పశ్చిమగోదావరిజిల్లా)

కడప డి॥ ము॥ కోర్టులో

E. P. 289 of 61. S. C. 398 of 53.

ఓ. వెంకటశేషయ్య ... —వాది.

రామిశెట్టి గంగులక్ష్మమ్మ వగైరా —ప్రతివాదులు.

షెడ్యూలు దాఖలా ఆస్తిని యీకోర్టులో 1-3-62 తేదిన యేలంవేయబడును.

షెడ్యూలు:- రాయచోటి తా॥ యీ పేట పొలం:- (1) ఇనాంభూమి డి. స. 933/2 పైకి య. 1-00 ట్లు. రూ. 100/- లు. (2) యినాంభూమి డి. స. 933/3 కు పైకి య. 0-75 సెంట్లు. రూ. 75/- లు.

—వి. సుబ్బరావు - వకీలు.

అమలాపురం సబు కోర్టులో

Amalapuram D. M. C.

O. S. 80 of 50. E. P. 278 of 61.

మద్దుల భద్రాచలం అనే సూర్యప్రభ వగైరాలు ... —వాదులు.

కలిగినీడి సూర్యకాశీశ్వరరావు వగైరాలు — —ప్రతివాదులు.

వేలం ఆస్తివివరం:- తూర్పుగోదావరిజిల్లా, అమలాపురం తా॥ అమలాపురం సబు రిజిస్ట్రారులో చేరిన బోడసకుర్రు గ్రామంలోని గ్రామకంఠం రిజిస్టరు సర్వే నెం 43/7 కు పూరా య 0-08 ట్లు భూమిన్ని, ఇందులోని పెంకిటి భవంతి, యిందలి యీవస్తువులోను 1, 2 ప్రతివాదుల తల్లికి గల అవిభక్తపు 1/5 వంతు గాక 4/5 వంతు అవిభక్తపు హక్కు భుక్తములుగల ఆస్తి యీ నెంబరు డిక్రీరాబట్టించుట పై కోర్టువారిచేయుచుట 13-3-62 తేది పగలు 11 గం॥ అగాయతు యేలంవేయబడును.

—వల్లమాని రామకృష్ణయ్య, వాదుల అడ్వొకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 90 of 1961.

బెల్లంకొండ రామమ్మ వగైరాలు—వాదులు.

బెల్లంకొండ లక్ష్మమ్మ వగైరాలు—ప్రతివాదులు.

బెల్లంకొండ లక్ష్మమ్మ W/o దినవెంకయ్య - వాపూరుపల్లి - ఆత్మకూరు తా॥

యీ నెంబరు 1.వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం 26-2-62 తేదికి వాయిదా చేసినారు, గనుక పదయతేది పగలు 10 గం॥కు యీ కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలను తెల్పుకోవలయును. లేనియెడల మీ గైర్హాజరుమీద విచారించి తీర్మానించబడును అని యిందుమూలముగా తెలుపుకోవడమైనది.

—వై. రామారావు - వాదులవకీలు.

పండిత
డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకుల పేట — నెల్లూరు.

కుష్ఠు స్థాపితము 1920 బొల్లి
మేహపొడ, చర్మ
సుఖవ్యాధులకు
గ్యారంటీ చికిత్స
కేష్ఠాగుడు దీతము
REDDY
RDY
రెడ్డి అండ్ కో., రిజిష్టర్డ్
శ్రీకృష్ణాశ్రమము
గోపాలపురం. (తూ॥గో॥జిల్లా)
మా బ్రాంచి : శ్రీకావువీధి—నెల్లూరు

కాకినాడ ప్రిన్సిపల్ డి॥ ము॥ కోర్టులో

Ramachandrapuram D. M. C.

O. S. 17 of 57. E. P. 1206 of 60.

చింత్ర బుల్లెమ్మ —వాది.

యార్లగడ్డ రామయ్యచౌదరి వగైరా —1 to 3 ప్రతివాదులు.

వేలము ప్రకటన:- యీ కెంబరు డిక్రీలో క్రింద ప్రతివాదుల కౌ॥ దిగువఆస్తి ఇష్టియాదు షరతులతో జడి వదరుకోర్టులో 23-2-62 తేదీన తాగలు 11 గం॥ అగాయితం యేలము వేయబడును. జబితాల్లు వాడి అమ్మే వేయుగారివద్ద తెలుసుకొనవచ్చును.

(1) ఆస్తి:- తూర్పు గోదావరిజిల్లా, [illegible] గ్రామం [illegible] 51 కు కట్టా పర్వ 214/2 కు 82-21 [illegible] 4-50 ల్లకు పాస్తులు:- [తూ] [illegible] [ప] [illegible] [ఉ] [illegible] [ద] [illegible].

(2) [illegible] 3-50 ల్లకు పాస్తులు:- [తూ] [illegible] [ప] [illegible] [ఉ] [illegible] [ద] [illegible].

(3) [illegible] 7 కు కట్టా పర్వ 99 కు [illegible] 3-94 ల్లలో [ద] [illegible] 0-83 ల్లకు పాస్తులు:- [తూ] [illegible] [ప] 2. [illegible] [ద] [illegible] [ఉ] [illegible] 1, 2 [illegible] 8-00 ల్లు. 3. [illegible]

గ్రామాలు: 1. [illegible] రూ. 1000/- లు.
2. [illegible] రూ. 700/- లు.
3. [illegible] రూ. 1300/- లు.

—వడ్లమాని వెంకటరమణ,
[illegible] అమ్మే వేయు.

కావలికాల్వ పరిశీలన

రెండు నెలలలో పూర్తిజేయించగలమని ఇంజనీరు వాగ్దానం: కావలికాల్వసంఘ కార్యదర్శి ప్రకటన

కావలికాల్వసంఘ కార్యదర్శి శ్రీ దేవి రెడ్డి కోదండరామరెడ్డిగారు యిలా ప్రాస్తున్నారు:-

నేను కోరినప్రకారం మంత్రి శ్రీ అల్లూరు సత్యనారాయణరాజుగారు కావలికాల్వ తవ్వకమును పరిశీలన పర్యారం స్పెషల్ ఇన్స్పెక్టరేట్ డిపార్టుమెంటువారిచేత చేయించుటకు ఉత్తర్వు చేశారు. ఈ తవ్వకమునకు అధికప్రాధాన్యం (టాప్ ప్రయారిటీ) యివ్వవలసిందిగా చీఫ్ ఇంజనీరుగారు గుంటూరు ఇన్స్పెక్టరేట్ సూపరింటెండింగ్ ఇంజనీరుకు వ్రాశారు. వారు ఈ పని త్వరగా చేయవలసిందిగా నెల్లూరు ఇన్స్పెక్టరేట్ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారిని రెండుతో శ్రద్ధవహిస్తున్నారని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. విజయవాడలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారితో కూడా ఈ విషయమై మాట్లాడినాను. వారు కూడా, రెండు మాసాలలో యీపని పూర్తి చేయించగలమని వాగ్దానం చేశారు. కావున రైతులంతా ఈ కార్యనిర్వహణలో వారికి పూర్తిగా సహకరించవలసివుంటుంది.

ఈ తవ్వకము పెండింగులో యున్నటి మాగాణిభూములకు మాత్రమే నీటిపారుదల సౌకర్యం కలుగగలదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తెలియజేశారు కాబట్టి, ఈ కారణంగా నిలిచివుండిన బంజరుభూముల సంకరకార్య క్రమం కొనసాగే వీలుకలుగుతుంది. పేద రైతులు అలాంటిభూములకు త్వరలో దరఖాస్తులు పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

—

ఎలెక్షన్ వార్తలు

(9 వ పేజీ తరువాయి)

[illegible] నీటిపారుదలకు [illegible] గ్రామాలకు నీటిపారుదలవసతి కల్పించుటకు కాంగ్రెస్ అభ్యర్థులద్వారా కృషి చేసి సాధించుకోవలసివున్నది. కావున పైరెండు నియోజకవర్గాలలోను మాటకి [illegible] కాంగ్రెస్ కు యివ్వవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నారు"

మత్స్యపారిశ్రామికులు కాంగ్రెస్ కే ఓటుచేయాలె!

మత్స్యపారిశ్రామికసంఘం అధ్యక్షుడు శ్రీ సి. [illegible] (పులిందేవుక్కు) ఇలా విజ్ఞప్తిచేస్తున్నారు—

కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యపారిశ్రామికుల అభ్యున్నతికి రెండుతో పాటుపడినది. వారి జీవనప్రమాణాభివృద్ధికి రెండుతో సహాయపడినది కాంగ్రెస్ ప్రభుత్వం. మత్స్యపారిశ్రామికులకు కాంగ్రెస్ చేసిన సహాయాలు:- (1) [illegible] (2) [illegible] [illegible] [illegible] (4) [illegible]

నశై వ్యాపారులయొక్క పోట్టుడింది. (5) మత్స్యపారిశ్రామికులకు సహకార సంఘములను ఏర్పరచి, వ్యాపారశక్తికి ఋణవసతిని కల్గించింది.

"తమకు ఇన్ని సహాయం చేసిన కాంగ్రెస్ కు రాబోవు ఎన్నికలలో మత్స్యపారిశ్రామికు లందరూ సహాయపడి విజయం చేకూర్చడం వారి కర్తవ్యం."

కావలితాలూకాలో కాంగ్రెస్ ప్రచారం

శ్రీయుతులు గొట్టిపాటి కొండకనాయుడు (జిల్లాపరిషత్తు సభ్యులు), [illegible] వెంకటయ్య, వంటేరు వరదారెడ్డి, అమిరిశెట్టి వెంకటసుబ్బయ్య, దగ్గుమాటి మాలకొండారెడ్డి, [illegible] సుబ్రహ్మణ్యం, గొట్టిపాటి చిన కొండకనాయుడు ప్రభృతులు పరిసరాలగా జలదంకి, [illegible] ప్రాంతాలలో పర్యటిస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషిచేస్తున్నారు. బ్రాహ్మణకాక, అగ్రహారం, కృష్ణాపాడు, సోమవరప్పాడు, [illegible], [illegible], [illegible], [illegible], ధర్మవరం వగైరా గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ కు ఓటివ్వ వాగ్దానం చేయడమేగాక, [illegible] గ్రామాలకువర్ని ప్రచారంలో పాల్గొంటున్నారు. పూర్వము [illegible] పాడు, ధర్మవరం, [illegible]పాడు వగైరా గ్రామాలలో [illegible] కాంగ్రెస్ [illegible] అలంకరించుకొని, గోపాలరెడ్డిగారి విజయమునకు అపూర్వోత్సాహమును చూపుట గమనార్హము.

ఆత్మకూరు

ఈ నియోజకవర్గంలో, [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible]

గెలుపు గోపాలరెడ్డిదే!

శ్రీ కె. రామయ్య, (దామరమడుగు)

రామచంద్రరెడ్డి రాణింపలేవయ్య
కమ్యునిస్టుమాట నమ్మిచెడకు
పార్లమెంటుసీటు పాకులాడినగాని
నీకురాదు నిజము నాకుతెలుసు.

సొమ్ము ఖర్చుజాస్తి సోదిలో కేరావు
ఫలితమేమిగలదు వ్రతముచెడియు,
ముందె మేలుకొనక మోసపోయిన నీవు,
వెనుక చింతపడుట వెర్రితనము.

గొప్పగాను గెల్చు గోపాలరెడ్డియె,
గాలిమేడలన్ని కూలిపోవు.
అందరానిపండ్ల కాశయేందుకుమీకు
అశలేకయుంట అమితమేలు.

విజయాన్ని అర్థిస్తూ [illegible].
—[illegible]

కనిగిరిలో గొప్పమార్పు

[illegible] కాంగ్రెస్ కు [illegible] 28, 29, 30 తేదీలలో [illegible] కాంగ్రెసు అధ్యక్షులు, కాంగ్రెసు [illegible] [illegible] 31 వ తేదినుండి [illegible] [illegible]

[illegible] కాంగ్రెసుకే [illegible] [illegible]

కాంగ్రెసువారికి [illegible] [illegible]
—[illegible]

దర్శి నియోజకవర్గం

దర్శి నియోజకవర్గంలోకూడ కాంగ్రెసు ప్రచారం ఉధృతంగా సాగుతున్నది. [illegible] 21 తేదీ [illegible] కాంగ్రెసు [illegible] [illegible]
—[illegible]

కాంగ్రెస్ విజయానికే మీ బలం

కోవూరు గీత పారిశ్రామికుల మహాసభలో మాజీమంత్రి శ్రీ భగవంతరావు ఉద్బోధ

గీత పారిశ్రామికులకెల్ల ప్రభుత్వానికి సానుభూతి కలదని, వారి సమస్యల పరిష్కారం విషయంలో తన వంతు సహాయాలు వారికి లభించగలవని, గత 28 తేది కోవూరులో జరిగిన నెల్లూరుజిల్లా గీత పారిశ్రామికుల మహాసభకు అధ్యక్షత వహించిన మాజీ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు హామీ ఇచ్చినారు. గీత కార్మికులు యిలాంటి సమావేశాలలో ఐకమత్యాని కేమ ప్రస్తావ మను పెంపొందించుకోవలసినదిగా పిలుపు యిచ్చారు.

ఈ మహాసభకు, కోవూరు, నెల్లూరు తాలూకాలలోని అనేక గ్రామాలనుండి, జిల్లాలోని ఇతరప్రాంతాలనుండి దాదాపు ఆరువందలమంది ప్రతినిధులు వచ్చేరారు. రాబోవు సంవత్సరానికి జిల్లా గీత పారిశ్రామిక సంఘానికి అధ్యక్షులుగా శ్రీ దాసరి చిన రామలింగయ్య, కార్యదర్శిగా శ్రీ బత్తిన వెంకటరత్నంగా ఎన్నుకోబడ్డారు.

ఆనాటి సాయంత్రం ఉత్సవం, బహిరంగ సభ వైభవోపేతంగా జరిగాయి. 50 బళ్ల ఎడ్లను పూన్చి, ప్రత్యేక తోరణాలను అలంకరింపబడినబళ్లలో శ్రీ అనగాని భగవంతరావు, కోవూరు నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బేజవాడ దశరధరామరెడ్డిగారలను ఊరేగించబడ్డారు. ఈ ఉత్సవంలో రెండువేల మంది కోవూరుకస్బా ప్రజలు పాల్గొని 'కాంగ్రెస్ జిందాబాద్' 'స్థిరమైన ప్రభుత్వం స్థాపించాలి' అని నినాదాలిస్తూ, కోవూరు కస్బాలో ఎన్నికల వాతావరణం సృష్టించారు. ఇది, స్వతంత్రపార్టీ వారి మొండతనాన్ని ఉత్సాహాన్ని పేలవంచేసి వేసింది.

సాయంత్రం సభకు శ్రీ భగవంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ పన్నఁరెడ్డి చంద్రశేఖర రెడ్డి ప్రారంభించారు. శ్రీయుతులు బేజవాడ దశరధరామరెడ్డి, యం. సుందరరామిరెడ్డి, ఖాజా మొహిద్దీన్ గారలు ఉపన్యసించారు.

శ్రీ భగవంతరావు మాట్లాడుతూ, గీత పారిశ్రామికులు కాంగ్రెసును బలపరచాలని పురోత్సహిస్తూ, కమ్యూనిస్టుల విధానాలను తీవ్రముగా విమర్శించారు, కమ్యూనిస్టులకు నాయకులకు చేతలకు సంబంధంలేదని, వారి కల్లబొల్లిమాటలను నమ్మవద్దని ప్రజలకు హెచ్చరిక చేశారు. రైతాంగానికి కమ్యూనిస్టుల అద్దకత్రుపులని చెప్తూ, కమ్యూలో గాని, రైతాంగాని రైతు ప్రాముఖ్యమున్నదని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గాని, శ్రీ బస్వారెడ్డి శంకరయ్య గాని తలాపు కెత్తి కాను రాజకీయరంగంనుండి విరమించుకుంటానని శ్రీ భగవంతరావు సవాల్ చేశారు. డాక్టర్ గోపాలరెడ్డిగారికి అఖండవిజయం చేకూర్చాలని విజ్ఞప్తిచేశారు.

శ్రీ సుందరరామిరెడ్డి, ఖాజా మొహిద్దీన్ గారలు కాంగ్రెసుకేసి నేసిన వృద్ధించారు. గీతపారిశ్రామికుల సమస్యలకెల్ల శ్రద్ధవహించి కనికేస్తానని శ్రీ దశరధరామరెడ్డి చెప్పారు.

రామతీర్థంపోతూ ఆగిన ఓట్లకై సభా వేదిక పైకివచ్చి, సాన్నపూడి, కట్టుబడి కే భీకరం, సాగుచేసుకుంటుండిన 150 ఎకరాలను శ్రీ బేజవాడ రామచంద్రారెడ్డి ఆక్రమించుకున్నారని చెప్పారు. రామతీర్థంలో శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఏడేండ్ల ధర్మకర్తగావుంటూ శ్రీ బేజవాడ రామచంద్రారెడ్డి చేస్తున్న అక్రమాలను, ఆస్తుల అపహరణానుగురించి వివరించారు. తాను పూర్వం కమ్యూనిస్టుపార్టీతో సంబంధం కలిగివుండేవాడనని, కాని వారినిగురించి అనుభవంలో అనేక విషయాలు గ్రహించానని అన్నారు. కమ్యూనిస్టులనోడించి, కాంగ్రెసును గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

29 తేది రావూరు నియోజకవర్గంలోని మర్రిపల్లి, బి తద వాల గ్రామాలలోనూ శ్రీ రావుల వీరాస్వామి యేర్పాటుచేసిన సభలలో శ్రీ భగవంతరావు, శ్రీ పన్నఁరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారలు ప్రసంగించారు. కాంగ్రెసుఅభ్యర్థులను గెలిపించాలని పురోత్సహించారు. —ఓ. వి.

కమ్యూనిస్టుల లాలూచీ

(మొదటపేజీకొరవ)

వైఖరి ప్రత్యేక నియోజకవర్గంలో పోటీ తీవ్రంగా ఉంటున్నది. ఒకచోట కమ్యూనిస్టులు ఇంకొకచోట స్వతంత్రపార్టీ, మరొకచోట స్వతంత్రులు, కొన్నిచోట్ల కాంగ్రెస్-వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ విభిన్న రూపాలతో ప్రజలకు ప్రత్యక్షమవుతున్నది. మొత్తానికి, మొంటగా చెప్పవలసివస్తే నెల్లూరుజిల్లాలో కమ్యూనిస్టుపార్టీ గబ్బుపట్టిపోయింది.

కమ్యూనిస్టుపార్టీ స్థానిక నాయకులు కల్పించిన ఈ పరిస్థితులవల్ల పార్టీసభ్యులు గందరగోళంలో పడిపోయారు. పార్టీ అగ్రనాయకుల మాటలకు విలువివ్వ, స్థానిక నాయకులను ఎదురుకొరుకుతున్నారు. కావలి పార్లమెంటు నియోజకవర్గంలో ఇది స్పష్టంగా కనిపిస్తుంది. వ్యక్తిత్వమున్న ఏ కమ్యూనిస్టు సభ్యుడుగాని, స్థానిక నాయకుల స్వార్థపూరిత లాలూచీ వ్యవహారాలను సమర్థించలేదు. అందువల్లనే కమ్యూనిస్టులను అభిమానించేవారు, మధ్యతరగతి ప్రజలు స్పష్టంగా పార్లమెంటు సీటు శ్రీ గోపాలరెడ్డికేనని చాటుతున్నారు. —ఓ. వి.

అడ్రసు మార్పు:

మా ఆఫీసును, షో రూమును గాంధీ నగర్ నుండి ట్రంకురోడ్డుకు - డోర్-నార్డు నెం. 17/57 కు, మెయిన్ ట్రంకురోడ్డును (ఆం.ప్ర. లారీసర్వీస్ ఆఫీసుప్రక్క) 9—2—1962 తేదిన మార్చినామని మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు తెలుపుటకు సంతోషిస్తున్నాము.

మహాలక్ష్మి ఏజన్సీస్.
టాప్టికర్ పార్టులు, అక్సెసరీల డీలర్సు.
నెల్లూరు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మూలపేటలో రాజాగారివీధి యందు నెం. 79 గల యిల్లు అమ్మబడును. ముందు 40 అంకణాల మాగాణి 30 అంకణాల యిల్లు, ఎలక్ట్రిసిటీ, కొళాయి, డ్రైనేజి, అన్ని వసతులూ వున్నవి. స్కూల్సుకు, కాలేజీకి, మార్కెట్టుకుదగ్గర. మెయిన్ రోడ్డులో వున్నది.

కె. జనకనందనసింగు,
79, రాజాగారివీధి, మూలపేట - నెల్లూరు.

బోన్ సూపర్

ప్యాక్టరీకంపెనీవారి సరిక్రొత్త సరకు వచ్చినది. రెండవ కారుకు బాగా పనిజేయును. స్టాకు కొద్దిగా వున్నది. రైతులు త్వరపడవలెను.

**** మా వద్ద ****

ఎముకలపిండి—ఎముకలజావ

నాగలిమార్కు

మిశ్రమ ఎరువులు

ప్యారీకంపెనీవారి

సూపర్ ఫాస్ఫేటు, అమ్మోనియం ఫాస్ఫేటు, మ్యూరియేట్ మరియు సల్ఫేటు ఆఫ్ పొటాష్.

నాగలిమార్కు

ముడతపిండి, డి. డి. టి., యంత్రము, వాటిని చల్లుటకు స్ప్రేయర్లు, డస్టర్లు దొరకును.

మా ఈ యెరువులన్నియు నెల్లూరులోని మా ఆఫీసువద్దను - కొడవలూరులోని మా ఫ్యాక్టరివద్దను కూడా దొరకును.

ఆంధ్ర బోన్ మిల్ కంపెనీ,
స్టోన్‌హవుస్‌పేట (రేబాలవారిసందు) నెల్లూరు

కుటుంబ నియంత్రణము



* అపరేషను భయములేదు.
* ఆరోగ్యభంగము లేదు.
* స్త్రీలు 3 రోజులు ఔషధ సేవ చాలును.
* గర్భము యెప్పటికి రాదు.

నాగార్జున మూలికాకుటీరం,
మాచర్ల (ఆంధ్ర)

అశోకా రాయల్ టాల్క్ పౌడర్ డీలక్సునూతనోత్సాహమిచ్చి, మరులు గొలుపు పరిమళానికి



శీలాల నీకి శా ర లు, సౌందర్య వతులు ఈ అపూర్వమైన రాయల్ టాల్క్, పౌడరు, డీలక్సును ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందించుకొనుచున్నారు.

విజయా కెమికల్సు
35, నైనియప్ప రోడ్డు,
పరశువాకం - మద్రాసు—7.

స్టాకిస్టు:- రామా ఏజన్సీస్ - నెల్లూరు

పంటలకు పట్టే చీడలు—తెగుళ్లను

అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు

MICO

మైకోవారి చీడల-తెగుళ్ల మందులను వాడండి

డి. డి. టి., బి. హెచ్. సి., ఎండ్రిన్, ఎండ్రిక్స్, క్లోర్‌డేన్, హెప్టాక్లర్, మలాథియన్, థిమెట్, రాగి, మిశ్రమాలు, గంధకము లకు సంబంధించిన ఔషధప్రయోగాలకు యాంత్రికవిధానాలకు సంప్రదించండి.

ది మైసూర్ ఇన్‌సెక్టి సైడ్సు కంపెనీ,
31-ఏ, నార్తుబీచ్ రోడ్ — మద్రాసు-1.

★ రాజాజీ విషపుజల్లులు ★

(3-వ పేజీ కొరవ)

నెల్లూరుపల్లెలో ప్రధాని శ్రీ నెహ్రూగారికంటే, గోటీశ్వరులైన పారిశ్రామికవేత్త తాతా ఎక్కువ ప్రజాస్వామికవాది అని చెబుతున్నారు. ఇందువలననిబట్టి, శ్రీ రాజగోపాలాచారి రాజకీయ అవినీతి ముసోధకమవుతుంది. కాంగ్రెస్ కమ్యూనిస్టు విధానాల ననుసరిస్తున్నదని, కాబట్టే తాము స్వతంత్ర పార్టీని ఏర్పాటుచేయవలసివచ్చె శ్రీ రాజగోపాలాచారి, ఈనాడు కాంగ్రెస్‌కన్న ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటున్నారంటే, కమ్యూనిస్టులతోగూడా ఓటు చేయమంటున్నారన్నమాట. దీనినిబట్టి రాజాజీ యొక్కగాని స్వతంత్ర పార్టీయొక్కగాని అవినీతి రాజకీయాలు అర్థమవుతాయి. రాజాజీ ఈ మాట అన్నప్పుడు కాంగ్రెసుకు పోటీయైన బలాలు లేవుమంది ప్రజలు విస్తుపోయారు; వారి రాజకీయాలను చక్కగా అవగాహన చేసుకున్నారు.

నెహ్రూగారికంటే తాతా ప్రజాస్వామ్యవాది అని రాజాజీ ప్రకటించడం వారి వ్యక్తిగత ఈర్ష్యాద్వేషాలను; గోటీశ్వరులకట్ల వారికున్న మమకారానికి నిదర్శనంగా ప్రజలు భావిస్తున్నారు. నెల్లూరు పల్లెకు పోటీయైన తెలుగుప్రజలుగూడా దీనిని గమనించక పోలేదు.

ఆంధ్ర రాష్ట్రానికి మూలపురుషుడ్ని నేనంటారు శ్రీ రాజాజీ. ఆంధ్రులకు వీరు యింత ఆప్తులైతే, శ్రీ పొట్టి శ్రీరాములు బలిదానం గావలసిన అవసరమేమొచ్చింది? ఆంధ్రరాష్ట్రానికి అంత ఆందోళన జరగవలసిన ప్రమేయం ఏముకలిగింది? ప్రజల స్వాతంత్ర్య శక్తి తక్కువచేస్తున్నట్లున్నది రాజాజీ. హైదరాబాదు కాంగ్రెస్‌లో కాలోలు, భాషారాష్ట్ర వాదాన్ని అటకెక్కించడంతో రాజాజీ పాల్గొని మాట్లాడినదానిని ఎవ్వరూ మరచిపోలేదు. భాషారాష్ట్రాలకు రాజాజీ కంటే శత్రువులేరని ఆనాడు అనిపించుకున్నారు. వ్యక్తిగతంగా తనకు యిష్టంలేకపోయినా, నిజమైన ప్రజాస్వామికవాదిగా శ్రీ నెహ్రూ ఆంధ్రరాష్ట్రాన్ని యిచ్చారు; భాషా ప్రాతిపదికగా దేశాన్ని విభజించారు. అందువల్ల ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి రాజాజీపాత్ర - ముఖ్యమంత్రిగా—కేవలం విమర్శకుడిగాని అంతకు పూర్వం కాని త్యాగశీలత గాని, సానుభూతిగాని, సహాయంగాని ఏమీలేదు. ఈ సత్యాన్ని ప్రజలు గ్రహించగలరు.

రాజాజీవంటి కురువృద్ధ రాజకీయవాది; 'భరతైపిండ్లు గాదు, ముక్కయిపిండ్లు గాదు, నలభైపిండ్లు గాదు, ఏభైపిండ్లు కాంగ్రెస్‌లో వున్నవారు' గా పరిగణించి చెప్పుకుంటున్న నాయకుడు; ఇంత నీచమైన ప్రచారానికి దిగజారడం శోచనీయం. తమపార్టీ సిద్ధాంతాలకు ప్రజల సమ్మతి లభించగలదనుకుంటే, తమపార్టీ ఆశయాలను వున్నదున్నట్లు వివరించడం చేయవలసినది. అది రాజకీయ ఔచిత్యం. కాంగ్రెస్ గాని, ప్రధాని శ్రీ నెహ్రూగాని స్పష్టంగా కాంగ్రెసుసిద్ధాంతాలను వివరిస్తున్నారు, తమ ఈ కార్యక్రమం ఈనాడు చేస్తున్నది కాదని, కాంగ్రెసులో వున్నప్పుడు రాజగోపాలాచారి పోటీవారు వున్నప్పటికీని వివరిస్తున్నారు. కాని స్వతంత్ర పార్టీ నాయకులు తమపార్టీ ఆశయాల స్వరూపాన్ని బయట పెట్టుకుంటే, దానికి ప్రజల సానుభూతి లభించదనేది తెలుసు. అందువల్లనే కాంగ్రెసులో, కాంగ్రెసు ప్రభుత్వాలలో వున్న లోపాలను గోరంతలు కొండంతలుచేసి, దానిపై ఓట్లు సంపాదించాలని ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలలో యింతకంటే అవినీతివుండదు. దీనినిబట్టి స్వతంత్ర పార్టీకి వచ్చేఓట్లు దాని సిద్ధాంతాలకు, ప్రణాళికకు కాదనేది స్పష్టం. ప్రజలు నిందా ప్రచారంతో ఓట్లు పొందదలచే స్వతంత్ర పార్టీకి చక్కని గుణపాఠం నేర్పి, దేశాభ్యుదయానికి కంకణంకట్టి సహించిన నెహ్రూ నాయకత్వాన్ని, కాంగ్రెసు ఆదర్శాన్ని అభిమానించి, ప్రోత్సహించడం ధర్మం.

అభిమానపాత్రుడు

(మూడవపేజి కొరవ)

గూర్చిన రాజకీయాలు, అవినీతిరహితమైన పరిపాలన, ఆశ్రితపక్షపాతం, వంచనపుమాటలు, వివాదాస్పదమైన వైఖరులు, కక్షలు కుట్రలకు విముఖుడైనవ్యక్తి. ఎన్నికాన్నివాదాలు జరుగుతున్నా, ఎంతమంది విబాదపడుతున్నా నాటిలో కలుపుగోలువ్యక్తి. తన వుద్యోగపరిపాలనలోగాని, ప్రపంచాలలోని తన ప్రతిష్ఠ అమోఘం తీరులవాదని పురాతన స్వభావుడు. తాను ఎన్నికలను చేసినప్పుడు వాటినిగూర్చి ఒక్కమాటగూడా చెప్పుకోని పురాడుడు. తన పుద్యోగాలలో కాంగ్రెస్ సంస్థను గూర్చి, అధిసాధించిన కార్యాలనుగూర్చి, ప్రజాలకు లక్ష్యాన్నిగూర్చి చెప్పడమే గాని, వ్యక్తిగత విషయాలు ప్రసక్తి ఎత్తని ఆదర్శవంతుడు. ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలు కల్లోలితమైనా, తాను ఏటికెదురీదకుండా వహించని సమదృష్టికలవాడు. అందువల్లనే కాంగ్రెస్‌లో వారుఅందరిగౌరవాభిమానాలను చూరగొన్నారు. స్వాతంత్ర్యయోధులలో ఎంత విముఖులో, ప్రజాకార్యాలలో అంత శ్రద్ధాసక్తులు ప్రదర్శించేవ్యక్తి. వారి పరిపాలన నీతి, నిర్దుష్టత కలది. రాజాజీతో సహా పెద్దలందరి ప్రశంసలను పొందినది. శ్రీ గోపాలరెడ్డి కాంగ్రెస్‌నేతలు, ఆంధ్రరాష్ట్రానికి గౌరవం. అలాంటి మహనీయుని తాపత్య మూర్తిని రాజాజీయే గాదు, ఎవరుమాత్రం ఎట్లా విమర్శిస్తారు?


అలాంటి ఉత్తమ వ్యక్తిని, రాజాజీసైతం ప్రశంసించుటకు బాధపడేవ్యక్తిని, కావలి పార్లమెంటు నియోజకవర్గ ప్రజలుమాత్రం ఎందుకు వ్యతిరేకిస్తారు? అది కల్ల

రామచంద్రారెడ్డి

(4 వ పేజీకొరవ)

స్వతంత్రపార్టీ అందరికోరికని వారిని రాజకీయంగా ఖూనీచేయాలనే అభిప్రాయముతో అక్కలాదిగా ధనమువోసి తమ కావమరదులైన శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారిని శ్రీ ఆనం చంచలరెడ్డిగారికి పోటీగానిలిపి – మరొక కావమరది శ్రీ పురంరెడ్డి రమణారెడ్డిగారికి పార్టీకట్టుబాట్ల పాలద్యమునకు పూనించారు. వీరు ఎంత నీచత్వమునకు దిగిన విషయము జిల్లాలోని ప్రజలందరు యీనాడే అర్థముచేసుకున్నారు"

దీనిమీద మా వ్యాఖ్య అనవసరమని భావిస్తాము. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి రాజకీయాల నిజస్వరూపమును, స్వార్థ అవకాశవాద రాజకీయాలను తెలిసికొనుటకు, స్వతంత్రపార్టీ పుట్టినప్పటినుండి నూడూరు ప్రాంతంలో ఆపార్టీలో పనిచేస్తున్న శ్రీ ఇప్పూ రామయ్య నాయుడుగారి పైన పురమాయించిన స్వంతమాటలేచాలు. స్వతంత్రపార్టీ వారే తమ పార్టీ నాయకుని రాజకీయాలను ఇంతత్వరగా గ్రహించగలిగినపుడు, పాతికేళ్ళ అనుభవం గల కావలినియోజకవర్గ ఓటర్లు పొరపాటు బడతారని భావించడం పొరపాటుకాగలదు.



Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nelore.